వారాహ యాత్ర నిర్వహణపై సమీక్ష

విశాలాంధ్ర-మంగళగిరి: జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నగర పరిధిలో ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభించే వారాహి యాత్ర నిర్వహణ, సంబంధిత ఏర్పాట్లపై ఆదివారం మంగళగిరి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ సమావేశం నిర్వహించారు. పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు.

గరుడ వాహనంపై దేవదేవేరుడు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్థానిక లాలాపేట శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్స వాలలో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని గరుడ వాహనంపై ఉదయం 7 గంటలకు గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఛైర్మన్ పచ్చల జయప్రకాశ్ రెడ్డి కార్యనిర్వహణాధికారి దీవి శ్రీనివాస రావుల పర్యవేక్షణలో అర్చకులు ప్రసాద్ మురళి చంద్రకుమార్ శ్రీనివాసాచార్యులు నేతృత్వంలో సుద ర్శన హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయంత్రం ఏడు గంటలకు స్వామివారి రథోత్సవం మేళతాళాలు భాజా భజంత్రీలతో పురవీధులలో అంగరంగ వైభవంగా జరుగు తుందని తెలియజేశారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు విశాలాక్షి, వెంకట జ్యోతి, నరేష్ కుమార్, రామకోటేశ్వరరావు, వెంకటరత్నం, శ్రీనివాసులు, అనిత, శివకుమారి, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

బాటసారులకు మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-ప్రత్తిపాడు: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో అందరి ఆనందం గ్రూప్ ఆధ్వర్యంలో బాటసారులకు పేదలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అందరి ఆనందం గ్రూప్ సెక్రటరీ సోమేపల్లి వీరాంజనేయులు మాట్లాడుతూ మా గ్రూప్ తరపున ఈ వేసవిలో మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఆర్ ఆదీశ్వరరావు, షేక్ మేరా సాహెబ్, గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర-తాడికొండ: భార్య చనిపోయిందని మనస్థాపనతో భర్త ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. తాడికొండ సిఐ జి శ్రీనివాస రావు, ఎస్సై నాగార్జున తెలిపిన వివరాల ప్రకారం పొన్నెకల్లు గ్రామానికి చెందిన రాపూరి శంకర్(40) అనే వ్యక్తి శనివారం రాత్రి పంట పొలాల్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు గత నెల 27న శంకర్ భార్య నాగమణి సైతం మతిస్థిమితం లేక పంట పొలాలలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. అప్పటి నుండి శంకర్ తీవ్ర మనోవేదనతో ఉన్నాడు. ఈ నేపథ్యంలో ఇంటికి సమీపంలోని పంట పొలాల్లో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు ప్రవీణ్ ఆదివారం స్టేషన్లో ఫిర్యాదు చేసాడు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు సీఐ జి శ్రీనివాసరావు ఆదివారం తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

విశాలాంధ్ర-తెనాలి : గుంటూరు-నందివె లుగు రోడ్డులోని జాకీర్ హుస్సేన్ నగర్ వద్ద ఆదివారం ఉదయం టిప్పర్ మోటారు బైకును వెనుక నుండి ఢీ కొట్ట డంతో బైకుపై వెనుక కూర్చున మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. తెనాలి తాలూకా ఎస్ఐ వెంకటేశ్వర్లు అందించిన సమాచారం మేరకు పెదకాకాని మండలం వెంకటకృష్ణాపురం గ్రామానికి చెందిన అమ్మిశెట్టి అనురాధ (44) అనారోగ్యంతో బాధ పడుతుండటంతో కుమారుని ద్విచక్రవాహనంపై ఎక్కి కొలకలూరు ఆసుపత్రికి వెళుతున్న సమయంలో జాకీర్ హుస్సేన్ నగర్ వద్ద వెనుక నుండి వస్తున్న టిప్పర్ బైకును ఢీకొనడంతో అనురాధ క్రిందపడి అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందిన వెంటనే ఎస్ఐ సంఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుని మృతదేహాన్ని తెనాలి గవర్నమెంటు హాస్పిటల్‌కు తరలించి అనంతరం కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించారు. సంఘటనకు కారణమైన టిప్పర్‌ను సీజ్ చేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కొనసాగుతున్న వేసవి శిక్షణ శిబిరాలు

విశాలాంధ్ర-తెనాలి : స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని వైష్ణవి జూనియర్ కళాశాల నందు ఆదివారం రక్తనాళాలుకు సంబంధించిన ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. హైదరాబాద్ అసియన్ వ్యాసులర్ హాస్పటల్ డాక్టర్ జివి ప్రవీణ్ కుమార్, యస్‌వియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉచిత మెడికల్ క్యాంపు నందు సుమారు 400 మంది కాళ్ళు సమస్యలు వున్న వారు హాజరు అయ్యారు వారికి పరీక్షలు నిర్వహించి తగు సూచనలు సలహాలు అందజేశారు. డాక్టర్లు సోమాచారి, డాక్టర్ శ్రీధర్ రెడ్డి రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంపును ప్రిన్సిపల్ పాటిబండ్ల శ్రీనివాసరావు, అమరేశ్వరరావు పర్యవేక్షించారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 217 / 2021

Between :
UCO BANK, Main Branch, 9/1, Arundelpet, Guntur City, Guntur Dist, A.P.-522 002, Rep. by its Branch Manager ...APPLICANT
And
M/s. Sri Vijaya Lalitha Agros, Rep. by its Mg. Partner, Devarasetty Sindhura & Others. ...DEFENDANTS

To:
D-1:M/s. Sri Vijaya Lalitha Agros, Rep. by its Mg. Partner-Devarasetty Sindhura, W/o.Chandra Sekhar,R/o.Dr.No.72/4, Sri Rama Sai Cotton Ginning Mill, Datta Sai Estates,National Highway-5, By-Pass Road, Guntur -522 004.
D-2:Devarasetty Sindhura, W/o.Chandra Sekhar. R/o.Flat No.403, S.R. Palace, 4/19th Cross Road, Brodipet, Guntur - 522 002.
D-3: Acchi Prasad, S/o. Chinna Yedukondalu, Partner of M/s. Sri Vijaya Lalitha Agros,R/o. Dr. No.20-18-151, D.S. Nagar, 12th Line, Etukuru Road, Guntur.
D-4:Devarasetty Saraswathi,W/o.Satya Narayana.
D-5:Devarasetty Chandra Sekhar, S/o.Satya Narayana,Both are R/o.Flat No.403, S.R. Palace, 4/19th Cross Road, Brodipet, Guntur-522 002.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **28-06-2023** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 218 / 2021

Between :
UCO BANK, Main Branch, 9/1, Arundelpet, Guntur City, Guntur Dist, A.P.-522 002, Rep. by its Branch Manager. ...APPLICANT
And
M/s. Vijay Vardhan Impex, Rep. by its Partner - Kalapatapu Ram Babu& Others. ...DEFENDANTS

To:
D-1:M/s.Vijay Vardhan Impex, Rep. by its Partner - Kalapatapu Ram Babu, S/o.Venkata Narasimha Sarma.
D-2:Kalapatapu Ram Babu, S/o. Venkata Narasimha Sarma,Partner of M/s. Vijay Vardhan Impex.Both are R/o. Dr.No.18-31/4, Flat No.103, Happy Home Apartments,5th Line,Chandramouli Nagar, Guntur -7.
D-3:Konjeti Ramu, S/o. Konjeti Narasimha Rao, Partner of M/s. Vijay Vardhan Impex, R/o. Dr.No.14-29-15, Pampula Bushaiah Street, Morrispet, Tenali, Guntur Dist.- 522 201.
D-4: Aruva Ravi, S/o. Aruva Odelu, Partner of M/s. Vijay Vardhan Impex,R/o.Dr.No.8-12-36/10, Nehru Nagar,8th Line, Kothapet, Guntur-522 001.
D-5:Polluri Santosh Kumar, S/o.Madhusudhan Rao, R/o.Dr.No.4-22-27-9/1, Sowbhagya Nagar, 2nd Line, Chaitanyapuram, Guntur -522 007.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **28-06-2023** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed.Take notice that,in default of,your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

నూతన సాగు పద్ధతులతో
అధిక దిగుబడులు సాధించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రైతులు నూతన సాగు యాజమాన్య పద్ధతులను అవలంభిస్తూ భూసారన్ని కాపాడుతూ పంటలను సాగు చేసి నాణ్యమైన అధిక పంట దిగుబడులను సాధించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి ఆకాంక్షించారు. ఆదివారం జొన్నలగడ్డ గ్రామంలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులతో కలిసి పాల్గొన్నారు. గ్రామంలోని నాగేంద్ర స్వామి పుట్ట క్షేత్రంలో ఆమె ప్రత్యేక పూజలు చేశారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులతో కలిసి పొలంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన సంయుక్త కలెక్టర్ స్వయంగా జోడు ఎద్దులతో ఉన్న నాగలిని పట్టి పొలం దున్నారు. ట్రాక్టర్ నడుపుతూ కొద్దిసేపు పొలం దున్ని విత్తనాలు చల్లే కార్యక్రమానికి లాంఛనంగా శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమది వ్యవసాయ కుటుంబం అని, తన తండ్రి రైతు అని, విద్యార్థి దశలో సెలవుల సమయంలో వ్యవసాయ పనులలో పాల్గొన్న అనుభవాన్ని వివరించారు. ఏరువాక పౌర్ణమి రోజు పుడమి తల్లిని పూజించడంతోపాటు వ్యవసాయానికి సహకరించే పశు గణాలను పూజించి రైతులు గ్రామాల్లో పండుగ చేసుకుంటారన్నారు. గ్రామంలో జరిగిన ఏరువాక పౌర్ణమిలో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందన్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిగా పంటల సాగులో రైతుల కష్టాల గురించి పూర్తిగా అవగాహన ఉందని, అధికారిగా రైతులకు అందించాల్సిన సహాయంపై ఎల్లప్పుడు ముందు ఉంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి రైతులకు అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచనల ప్రకారం పంటలు మార్పిడి విధానం అమలు చేస్తూ భూసారాన్ని కాపాడా లన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, సేంద్రియ ఎరు వుల వినియోగం, మిశ్రమ పంటల సాగు ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులను పొందవచ్చు అన్నారు. సకా లంలో వర్షాలు పడి పంటలు బాగా పండి అధిక దిగుబ డులు సాధించి సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులు వ్యవసాయాన్ని పండుగ చేసుకోవా లని ప్రభుత్వం పంటల సాగులో రైతులకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా పూర్తి సహకారం అందిస్తుందన్నారు. జొన్నలగడ్డ గ్రామం తొలిసారిగా మెట్ట వరిని ప్రయో గాత్మకంగా సాగు చేసి సఫలీకృతమై రాష్ట్ర వ్యాప్తంగా రైతులు మెట్ట వరిని సాగు చేసే ఘనత సాధించిందన్నారు. ఏపీసీఎన్ఎఫ్ డిపిఎం రాజకుమారి మాట్లాడుతూ రైతులు తక్కువ ఖర్చుతో నాణ్యమైన అధిక దిగుబడులు ప్రకృతి వ్యవసాయం ద్వారా సాధించవచ్చని, రసాయనిక ఎరువులు పురుగు మందుల వినియోగం వల్ల భూసారం తగ్గిపోవడంతో పాటు పంట ఉత్పత్తులు నాణ్యత ఉండమన్నారు. గ్రామంలోని రైతులకు పచ్చి రొట్టె విత్తనాలను జిల్లా సంయుక్త కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి తోటకూర శ్రీనివాసరావు, తూర్పు మండల తహశీల్దార్ నగేష్, జొన్నలగడ్డ ఉప సర్పంచ్ నవీన్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

సంయుక్త కలెక్టర్ రాజకుమారి

విద్యుత్ ఛార్జీల పెంపు సరికాదు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సర్దుబాటు ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలు పెంచడం సరికాదని ఈ చర్యకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. ఆదివారం బ్రాడిపేటలోని జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు అధ్యక్షతన జిల్లా విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ బిల్లుల్లో సర్దుబాటు ఛార్జీల పేరుతో యూనిట్‌కు 40పైసలు అదనంగా వసూలు చేస్తున్నారని, అన్ని వర్గాల ప్రజలపై ఈభారం పడుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల ఫలితంగా నిత్యజీవితావసర సరుకుల ధరలు, పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెరిగి ప్రజల జీవన పరిస్థితులు దుర్భరంగా మారుతున్నాయన్నారు. ఇలాంటి స్థితిలో విద్యుత్ ఛార్జీలు పెంచడం సరికాదన్నారు. పసుపుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.6850లు వుండగా నేడు ప్రైవేటు వ్యాపారులు రూ.5000 లకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారన్నారు. అధిక వర్షాలకు ఈసంవత్సరం దిగుబడి తగ్గిందన్నారు. వ్యవసాయ ఖర్చులు పెరిగిపోయాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వమే గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలన్నారు. జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇళ్ళ స్థలాలు, ఇళ్ళపట్టాలు మంజూరు చేయాలని, ఏ గ్రామంలో వున్న పేదలకు ఆ గ్రామంలోనే ఇళ్ల స్థలాలివ్వాలని, జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కౌలు రైతులకు గుర్తింపు కార్డు కోసం యజమాని సంతకం చేయాలనే నిబంధనలను తొలగించాలని సమావేశం కొరిందన్నారు. ఈ నెల 8, 9 తేదీలలో కౌలు రైతుల సమస్యలపై జరిగే రాష్ట్ర వ్యాపిత ప్రచార యాత్రలు, గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని సమావేశంలో తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యులు వై.నేతాజి, ఎస్.భావన్నారాయణ, కె.నళినీకాంత్, ఎమ్.రవి, ఎస్.చెంగయ్య, మండల, పట్టణ నాయకులు, పార్టీ శాఖాకార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా మైదానం ప్రారంభం

విశాలాంధ్ర-తాడేపల్లి: క్రీడల వల్ల ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమవు తుందని భావించిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నియోజకవర్గంలో క్రీడా మైదానాలను ఏర్పాటు చేస్తున్నట్లు కోమటి జయరాం, వేమూరి రవి కుమార్ చెప్పారు. ఆదివారం ఉదయం తాడేపల్లి పట్టణంలోని బైపాస్ రోడ్డు పక్కన నారా లోకేష్ సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన క్రీడా మైదానాన్ని కోమటి జయరాం, వేమూరు రవికుమార్ నియోజకవర్గ టీడీపీ నాయకులతో కలిసి ప్రారంభించారు. పలువురితో కలిసి ఉత్సాహంగా వాలీబాల్, క్రికెట్ ఆడారు. తాడేపల్లి క్రీడాకారుల అభిరుచికి తగ్గట్లుగా క్రీడా మైదానంలో షటిల్ కోర్ట్స్ 4, క్రికెట్ ప్రాక్టీస్ నెట్స్ 2, వాలీబాల్ కోర్టు 1, వాకింగ్ ట్రాక్‌ను ఆహ్లాదకరమైన వాతావరణంలో అందరికీ అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోమటి జయరాం మాట్లాడుతూ నారా లోకేష్ ఇప్పటి వరకు తన సొంత ఖర్చులతో నియోజకవర్గంలో రెండు క్రీడా మైదానాలను ప్రారంభించినట్లు చెప్పారు. నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ తాడేపల్లిలో రోడ్డు పక్కనే అన్ని సౌకర్యాలతో కూడిన నారా లోకేష్ క్రీడా మైదానం ఏర్పాటు చేయడం జరిగింది. మాజీ మున్సిపల్ ఛైర్మన్ కొయ్యగూర మహాలక్ష్మి మాట్లాడుతూ యువకులు, క్రీడాకారులు క్రీడా మైదానాలను సద్వినియోగం చేసుకొని క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి జానకీదేవి, పోతినేని శ్రీనివాసరావు, వల్లభనేని వెంకట్రావు, అమరా సుబ్బారావు, దామర్ల రాజు, తోట పార్థసారథి, కేశంనేని శ్రీ అనిత, దొప్పలపూడి జోతిబస్సు, గుడూరు వెంకట్రావు ఆకుల జయసత్య, గుత్తికొండ ధనుంజయరావు, దానబోయిన సుందరరావు యాదవ్, వింజమూరి ఆశాబాల, జవ్వాది కిరణ్ చంద్, జుంజు మరియదాసు, గాదే పిచ్చిరెడ్డి, అబ్దుల్ మజీద్, తిరువీధుల బాపణయ్య, కారంపూడి అంకమ్మరావు, ఇట్టా భాస్కర్, ఎండీ ఇబ్రహీం, ఆరుద్ర భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో ఏరువాక ప్రారంభం

విశాలాంధ్ర-ప్రత్తిపాడు: స్థానిక తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రామవాగు సెంటర్‌లో ఐదు ట్రాక్టర్లు, రెండు జతల ఎడ్లబండ్లతో ఏరువాకా సాగారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మాకినేని పెద్దరత్తయ్య, ప్రత్తిపాడు మండల పార్టీ అధ్యక్షులు గింజపల్లి శివరాం ప్రసాద్, గుంటూరు జిల్లా పార్లమెంటరీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మీరా సాహెబ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీకి అడుగడునా అన్యాయమే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోయి నవ వసంతాలు పూర్తయి 10వ సంవత్సరం లోకి అడుగు పెడుతున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్‌కు మాత్రం అడు గడుగునా అన్యాయమే జరుగుతుందని సీమాంధ్ర మేధావుల ఫోరం కన్వీనర్ పీఎస్ మూర్తి ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'విభజన జరిగి తొమ్మిదేళ్లు-సమస్యలు యధాతథం'అనే అంశంపై మేధావులు, విశ్లేషకులు చర్చించారు. ఈ సందర్భంగా పీఎస్ మూర్తి మాట్లాడుతూ విభజన జరిగి తొమ్మిదేళ్ళు అయినా విభజన సమస్యలు పరిష్కారం కాలేదని, తెలంగాణ నుంచి ఏపీకి రావాల్సిన ఆస్తులు, పెండింగ్ నిధులు, నీటి వాటాలు, విభజన సమయంలో ఏపీ ఎదుర్కొంటున్న లోటు బడ్జెట్‌కు సంబంధించి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు..ఇలా అనేక కీలకమైన అంశాలు పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. ప్రముఖ విశ్లేషకులు ఎ.హరి మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలలోనే తలసరి ఆదాయంలో అగ్రగామిగా ఉండే ఆంధ్రప్రదేశ్ అర్ధ శతాబ్దం అభివృద్ధిని కోల్పోయి పది లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకునిపోయి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నేతల బలహీనతలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతూ తమ రాజకీయ లబ్ది కోసం ఏపీకి అన్యాయం చేస్తుందని విమర్శించారు. ఈ చర్చలో శివరామిరెడ్డి, ఎల్.మురళీకృష్ణ, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రికి స్వాగతం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఆదివారం సాయంత్రం గుంటూరు నగరానికి విచ్చేసిన కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డా.భారతి ప్రవీణ్ పవర్‌కి కొత్తపేటలోని మాజీ ఆరోగ్య శాఖ మంత్రి డా.ఎస్. అరుణ ఇంటి వద్ద స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.వెంకట శివరామిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.శ్రావణ్ బాబు పుష్పగుచ్ఛాలు అందించి సాదర స్వాగతం పలికారు.

చిర్రావూరులో ఏరువాక

విశాలాంధ్ర-తాడేపల్లి: ఎంటీఎంసీ పరిధిలోని చిర్రావూరులో ఆదివారం గుంటూరు జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏరువాక జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు మర్రెడ్డి శ్రీని వాసరెడ్డి, టీడీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వ యకర్త నందం అబద్దయ్య, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవి, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు సాంబశివారెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గాదె పిచ్చిరెడ్డి, టీడీపీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మడి సత్యనారాయణ, తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్, తాడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, టీడీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి నల్లిబొయిన శ్రీను, చిర్రావూరు గ్రామ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు, ఆకుల ఉమామహేశ్వరరావు, గుత్తికొండ ధనుంజయ్ రావు, తెలుగు రైతు మంగళగిరి నియోజకవర్గ అధికార ప్రతినిధి అక్కినేని సుబ్రమణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పొలంలో దుక్కి దున్ని ఏరువాక కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లా డుతూ రైతు సమస్యలకు శాశ్వత పరిష్కారం తెలుగు దేశంతోనే సాధ్యం అన్నారు. గతంలో అధికారంలో ఉన్న ప్పుడు ధాన్యం సేకరించిన 48 గంటలలో రైతులకు బకాయిలు చెల్లించామన్నారు. ఈరోజు ఈ వైసీపీ ప్రభుత్వ పాలనలో ఆ పరిస్థితి లేదన్నారు. రైతులే దేశానికి వెన్నెముక అని తెలుగునాట ఏరువాక పున్నమి వ్యవసాయదారులకు ఎంతో ప్రీతికరమైన రోజు అన్నారు. ఏరువాక పౌర్ణమి రోజున వ్యవసాయ పనులు ప్రారంభించడం ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయం అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లి సురేష్, మొక్కుపాటి మధు, మొక్కుపాటి వెంకట కృష్ణ రావు, పిల్లి రమేష్, మానేపల్లి కిరణ్, పోకల పాములు, వీరి శెట్టి బాజీ, గుండి మేడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి తరానికి మేటి వైద్యం 'హోమియోపతి'



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అతి తక్కువ ఖర్చుతో అనేక వ్యాధుల నుంచి విముక్తి చేసి ఆరోగ్యవంతులను చేస్తున్న హోమియోపతిని నేటి తరానికి మేటి వైద్యంగా చెప్పుకోవచ్చని ప్రముఖ హోమియో, ఆక్యుపంక్చర్ వైద్య నిపుణులు డాక్టర్ పి.మధు పేర్కొన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో ఆదివారం ఉదయం 'హోమియో, ఆక్యుపంక్చర్ వైద్య విధానాలు'పై ప్రొఫెసర్ టీవీ రత్నారావు అధ్యక్షతన ఆరోగ్య సభ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మధు మాట్లాడుతూ చిన్న వ్యాధుల నుంచి దీర్ఘకాలిక వ్యాధుల వరకు హోమియోపతిలో మందులున్నాయని, ఎటువంటి రుగ్మతనైనా అతి తక్కువ కాలంలో సులువుగా బాగుచేయ వచ్చన్నారు. హోమియోపతి వైద్యంపై ఉన్న అపోహలను నివృత్తి చేసుకుని దానిపై సమగ్ర అవగాహన చేసుకుంటే ఎవరికి వారే చికిత్స చేసుకోవచ్చని పేర్కొన్నారు. మనిషిని కేవలం ఒక రోగిలా.. యంత్రంలో చూస్తూ నిమిషాలలో చీటి రాసిచ్చేయటం కాకుండా మనిషి తత్వాన్ని, శరీరంలో తలెత్తిన సంక్షోభాన్ని సానుకూలంగా అర్థం చేసుకుని దానిని బట్టి చికిత్స చేయడం హోమియోపతిలోని మౌలిక అంశమని చెప్పారు. ప్రకృతి పరంగా ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా తక్కువ ఖర్చుతో నడుం, భుజం, మెడనొప్పులు తగ్గించుకోవచ్చని, కప్పింగ్ థెరపీ, మెగా థెరపీల ద్వారా మెడ, తలనొప్పి పూర్తిగా తగ్గించవచ్చని డాక్టర్ మధు తెలియజేశారు. నరాలకు సంబందిత వ్యాధులకు ఆక్యు పంక్చర్ చాలా ఉపయోగమన్నారు. ఈ ఆరోగ్య సభలో శివరామిరెడ్డి, టీవీ సాయిరాం, రాంబాబు తదితరులు ఉన్నారు.

విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

అప్రకటిత కరెంట్ కోతలపై ప్రజాగ్రహం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: వేసవికాలం ప్రారంభమైన దగ్గర నుంచి తమ ఇష్టానుసారంగా విధి స్తున్న అప్రకటిత కరెంట్ కోతలతో నగర ప్రజలు నరకయాతన పడుతున్నారని జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం అర్ధరాత్రి 12 గంటలకు పోయిన కరెంట్ మూడు గంటల వరకు రాకపోవడంతో స్థానిక ప్రజలు, జనసేన పార్టీ శ్రేణులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. నల్లచెరువు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. వాహనాలు అడ్డుగా పెట్టి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పోలీసులకు జనసేన నాయకులకు వాగ్వాదం జరిగింది. అసలే రికార్డు స్థాయిలో ఎండలు మండిపోతూ ఉక్కపోతతో అల్లాడుతున్న పరిస్థితిలో కరెంట్ పోతే ప్రజలు ఎలా ఉండాలని ఆళ్ళ హరి ప్రశ్నించారు. ఉదయం అంతా కష్టపడి పనిచేసుకునే రోజు వారీ కూలీలకు కనీసం నిద్రపోయే అవకాశం కూడా లేకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలో విద్యుత్ కోతలతో నగర ప్రజలు అల్లాడుతుంటే స్థానిక శాసనసభ్యులు మాత్రం ఏసీ గదుల్లో ఉంటూ ఏసీ కార్లలో తిరుగుతున్నారని దుయ్యబట్టారు. సర్ ఛార్జీలు అంటూ ప్రతీనెల అదనంగా డబ్బులు వసూలు చేయడంపై ఉన్న శ్రద్ధ నిరంతర విద్యుత్ సరఫరా చేయటంలో లేదని దుయ్యబట్టారు. విద్యుత్ సరఫరా ఆగిన సమయంలో కనీస సమాచారం కూడా ఇవ్వకుండా అధికారులు వ్యవహరించటం సరికాదన్నారు. ఎన్నికల సమయంలో ఇంటింటికి తిరిగి వంగి వంగి నమస్కారాలు పెట్టుకుంటూ తిరిగిన శాసనసభ్యులు కార్పొరేటర్‌లు కరెంట్ కోతలతో ప్రజలు అల్లాడుతుంటే కంటికి కరువయ్యారని విమర్శించారు. ఇప్పటికైనా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోతే సబ్ స్టేషన్‌ను ముట్టడిస్తామని, పెద్దఎత్తున ప్రజల పక్షాన ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొలసాని బాలకృష్ణ , శ్రీను, అచ్చరావు తదితరులు పాల్గొన్నారు.

సెంటు స్థలం పేద కుటుంబానికి కేటాయించండి

విశాలాంధ్ర-మంగళగిరి: ఓ మహిళ తనకు కేటాయించిన సెంటు స్థలాన్ని ఎవరైనా ఒక పేద కుటుంబానికి కేటాయించాలని కోరుతూ రెవెన్యూ అధికారులకు విన్నవించడం రాజధానిలో సంచలనాన్ని రేకెత్తిస్తోంది. మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెంకు చెందిన మహిళ నగరంలోని ఓ ప్రైవేటు విద్యా సంస్థలో విధులు నిర్వహిస్తోంది. గత 2019కు ముందు ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. దీంతో గత 2019లో ఆమె నివేశన స్థలానికి దరఖాస్తు చేసుకుంది. అయితే ఆ తరువాత కాల క్రమేణా ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపడింది. ఎక్కడైనా రెండు సెంట్ల స్థలాన్ని కొనుగోలు చేసి సొంతిల్లు నిర్మించుకోవాలనే యోచనలో ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆమెకు సెంటు స్థలం మంజూరు చేసింది. అయితే ఆమె తనకు ప్రభుత్వం కేటాయించిన సెంటు స్థలం పట్టాను మరో పేద కుటుంబానికి కేటాయించాలని రెవెన్యూ అధికారులకు వ్రాత పూర్వకంగా విన్నవించుకోవడం విశేషం.

గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరాలు

విశాలాంధ్ర-తెనాలి : స్థానిక నెహ్రూరోడ్డులోని శాఖా గ్రంథాలయమునందు వేసవి శిక్షణ శిబిరాలు ఆదివారం కొనసాగాయి. ఇందులో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు పలు అంశాలలో శిక్షణ ఇచ్చారు. అత్తోట హెడ్‌మాస్టర్ శివనాగేశ్వరరావు సైన్స్ ప్రయోగాల గురించి వివరించారు. అదేవిధంగా విష్ణుమొలకల భీమేశ్వరరావు తెలుగు పద్యాలు, గేయాలు, ఆళ్ళ నాగేశ్వరరావు ఏరువాక పౌర్ణమి విశిష్టత గురించి తెలియజేశారు. మ్యూజిక్ డైరెక్టర్ బొల్లిముంత కృష్ణ పర్యావరణ పరిరక్షణపై గేయాలను నేర్పించారు. గ్రంథాలయ అధికారిణి కె.రమాదేవి మాట్లాడుతూ, ఈ నెల 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపబడుతుందని, అందులో ఈ గేయాలను, పర్యావరణం పరిరక్షణ అన్న అంశంపై డిబేట్ పోటీలు నిర్వహింసున్నట్లు, ఈ పోటీలలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని బహుమతులు గెలుచుకోవాలని తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులు తాము నేర్చుకున్న గేయాలను, పద్యాలను మృదుమధురంగా గానం చేశారు. కార్యక్రమములో పలువురు విద్యార్థులు, వారి తల్లిదుండ్రులు పాల్గొన్నారు.

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

muthoot HOUSING FINANCE

రిజిస్టర్డ్ ఆఫీస్: టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, సిఐఎన్ నం : యు65922కెఎల్2010పిఎల్‌సి025624
కార్పొరేట్ ఆఫీస్ : 12/ఏ 01, 13వ అంతస్తు, పరిణీ క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, టెలి నం : 022-62728517, Email Id: authorised.officer@muthoot.com, సంప్రదించు వ్యక్తి - ఓంకారేష్ జి - 9902067892

బహిరంగ నోటీసు - ఆస్తి యొక్క వేలం కమ్ విక్రయం

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 కింద స్థిర ఆస్తుల యొక్క విక్రయం
సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని అధికారాలను ఉపయోగించి ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఇకమీదట 'కంపెనీ'గా చదువుకొనునది) యొక్క అధీకృత అధికారి ఈ కింద పేర్కొన్న వ్యక్తులకు (ఇకమీదట 'రుణగ్రహీతలు'గా చదువుకొనువారు) కు మంజూరు చేసిన హౌసింగ్ రుణ సౌకర్యాలకు సంబంధించి హామీగా పెట్టిన ఈ కింద పేర్కొన్న ఆస్తులను (ఇకమీదట హామీగా పెట్టిన ఆస్తులుగా చదివేది) స్వాధీనం చేసుకోవడమైనది మరియు ఈ కింద పేర్కొన్నట్లుగా రుణగ్రహీతల నుంచి మీరిన బకాయిల చివరి చెల్లింపు జరిగేవరకు భవిష్యత్తు వడ్డీ మరియు దానిపై ఖర్చులతో రావలసిన మొత్తం బకాయిలకు సంబంధించి ప్రజల నుంచి సీలు వేసిన టెండర్లను ఆహ్వానించడం ద్వారా "ఎక్కడ ఉన్నది అలాగే", "ఉన్నది ఉన్నట్లు", "అక్కడ ఉన్నది ఏమైనా" మరియు "రీకోర్స్ లేకుండా" ప్రాతిపదిక/షరతులపై హామీగా పెట్టిన ఆస్తిని విక్రయించేందుకు నిర్ణయించడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత/లు పేరు & రుణఖాతా సంఖ్య	హామీగా పెట్టిన ఆస్తి వివరాలు	స్వాధీన టైప్& తేదీ	మొత్తం బకాయి (రూ.లు) & వర్తించే భవిష్యత్తు వడ్డీ	రిజర్వు ధర (రూ.)	ఇఎండి ధర (రూ.)
1.	రుణఖాతా సంఖ్య 11201115150 మెరికనపల్లి అప్పారావు మెరికనపల్లి సత్యావతి	ఆంధ్ర ప్రదేశ్, గుంటూరు జిల్లా, పత్తిపాడు మండలం, పత్తిపాడు సబ్ డివిజన్, పత్తిపాడు గ్రామ పంచాయితీ, వార్డ్ నెం.11, డోర్ నెం.11-60, డి.నెం.725/1 గా ఉన్న ఆస్తి మొత్తంగా. గిఫ్ట్‌డీడ్ నెం: 3853/2016 ప్రకారం ఆస్తి యొక్క హద్దులు: తూర్పు: - డి.రాధా కృష్ణ మూర్తి ఆస్తి, దక్షిణం:-మెరికనపల్లి అప్పారావు ఆస్తి, పశ్చిమం: - పంచాయతీ బజార్, ఉత్తరం:- ఎం శ్రీనివాసరావు ఆస్తి, భూమి విస్తీర్ణం: 18.2 చదరపు గజాలు. గిఫ్ట్ డీడ్ నం: 652/2004 ప్రకారం ఆస్తి హద్దులు: తూర్పు:- డి రాధా కృష్ణ మూర్తి ఆస్తి, దక్షిణం: -ఎం పెద్ద అప్పయ్య ఆస్తి, పశ్చిమం:- బజార్, ఉత్తరం:- ఎం.కోటి రత్నం ఆస్తి, భూమి విస్తీర్ణం: 56.6 చదరపు గజాలు, మొత్తం విస్తీర్ణం: 74.80 చదరపు గజాలు.	భౌతిక స్వాధీనత 30-మే-2023	02-జూన్ -2023 నాటికి రూ.17,75,243/- & రూ.11,02,381/-	21,00,000/-	2,10,000/-

తనిఖీ తేదీ తేదీ & సమయం: 21-జూన్-2023 & 22-జూన్-2023 ఉదయం 10.00 నుండి సాయంత్రం 05.00 వరకు
వేలం తేదీ: 07-జూలై-2023 ఉ.10.00 నుంచి మ.03.00 & బిడ్‌ను సమర్పించడానికి చివరి తేదీ: 06-జూలై-2023
విక్రయం జరుగు ప్రదేశం: విజయవాడ బ్రాంచ్: శ్రీ నివాస్, డి.నం. 57-2-15, కిలారువారి వీధి, వంతెనాలవ రోడ్డు, పటమట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010

ఉద్దేశించిన బిడ్డర్లు పైన పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆస్తులను తనిఖీ చేయవచ్చు. బహిరంగ వేలం యొక్క నిబంధనలు&షరతులు:-
1) విక్రయం సర్ఫేసీ చట్టం, 2002 క్రింద ఉన్న మార్గదర్శకాలకు ప్రకారం ఈ కింద పేర్కొన్న నిబంధనలు మరియు షరతులకు లోబడి మరియు ఉద్దేశించిన బిడ్డర్లు సమర్పించాల్సిన ఆఫర్/టెండర్ డాక్యుమెంట్‌లో పేర్కొన్న నిబంధనలు మరియు షరతులకు కచ్చితంగా లోబడి ఉంటుంది. 2) ఆస్తి ఏమైనా ఉన్నట్లయితే సదరు రుణ భారాలు సహా "ఎక్కడ ఉందో అలాగే" మరియు "ఉన్నటి ఉన్నట్లుగా" "అక్కడ ఉన్నది ఏమైనా" మరియు "రీకోర్స్ లేకుండా" షరతులతో విక్రయించబడును. 3) వేలంలో ఉన్న ఆస్తులను పైన పేర్కొన్న నిర్దిష్ట తేదీ ఆసమయంలో తనిఖీ చేయవచ్చు. ఆస్తుల తనిఖీ లేదా టెండర్ల సమర్పణకు సంబంధించి ఏవైనా సందేహాల కోసం, దయచేసి పైన పేర్కొన్న సంప్రదింపు నంబర్లలో సంబంధిత స్థానాల్లోని అధీకృత అధికారులను సంప్రదించండి. ఆసక్తిగల కొనుగోలుదారులు పై ఆస్తి కోసం రిజర్వ్ ధరలో 10% ధరావత్తు సొమ్ము డిపాజిట్ (ఈఎండీ)కి గాను "ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్"కు పేరిట ముంబయిలో చెల్లుబాటయ్యే డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు సీల్డ్ కవర్‌లో తమ ఆఫర్‌లను పంపవచ్చు. 4) ఉద్దేశిత బిడ్డర్ ఆఫర్ డాక్యుమెంట్‌లతో పాటు ఆదాయపు పన్ను శాఖ జారీ చేసిన పాన్ కార్డ్ కాపీని మరియు బిడ్డర్ గుర్తింపు రుజువు మరియు పాస్‌పోర్ట్ కాపీ, ఎలక్షన్ కమిషన్ కార్డ్, రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి నివాస రుజువు మొదలైనవాటిని కూడా జత చేయాలి. 5) ఎట్టి పరిస్థితుల్లోనూ ఆస్తిని రిజర్వ్ ధర కంటే తక్కువగా విక్రయించడం జరగదు. 6) వేలంలో పాల్గొనే బిడ్డర్లు నిర్ణయించిన రిజర్వు ధరకు అదనంగా తమ ఆఫర్‌ను రూ.10000/- గుణిజాలలో పెంచుకునేందుకు అనుమతించబడతారు. 7) పేర్కొన్న ఆస్తులకు సంబంధించి అన్ని బకాయిలు మరియు అవుట్‌గోయింగ్‌లు అనగా., మునిసిపల్ పన్నులు, నిర్వహణ / సొసైటీ ఛార్జీలు, విద్యుత్ మరియు నీటి పన్నులు లేదా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ ఛార్జీలు మరియు విక్రయ ధృవీకరణ పత్రం రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ఏవైనా ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో సహా ఏవైనా ఇతర బకాయిలు విజయవంతమైన బిడ్డర్/కొనుగోలుదారు భరించవలెను. 8) విజయవంతమైన బిడ్డర్/కొనుగోలుదారు అమ్మకానికి సంబంధించి అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన తర్వాతి పనిదినాలలోపు (ఇప్పటికే చెల్లించిన 10% ఇఎండీ మొత్తం సర్దుబాటు చేసిన తర్వాత) తుది బిడ్ మొత్తంలో 25% చెల్లించవలసి ఉంటుంది. విఫలమైన యెడల ధరావత్తు సొమ్ము డిపాజిట్ కోల్పోవాల్సి ఉంటుంది. 9) అమ్మకపు ధరలో మిగిలిన 75% మొత్తాన్ని అధీకృత అధికారి విజయవంతమైన కొనుగోలుదారుకు అమ్మకం యొక్క ధృవీకరణను తెలియజేసిన 15 రోజులలోపు లేదా అధీకృత అధికారి రాతపూర్వకంగా మరియు పూర్తిగా వారి అభీష్టానుసారం అంగీకరించిన, పొడిగించిన వ్యవధిలోగా చెల్లించవలెను. 10) అధీకృత అధికారి తన అభీష్టానుసారం ముందస్తు నోటీసు లేకుండా అమ్మకపు నోటీసు యొక్క ఏవైనా నిబంధనలు మరియు షరతులను మార్చడానికి తన హక్కును కలిగి ఉంటారు. 11) ఒకవేళ రుణగ్రహీత / సహ-రుణగ్రహీత అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు సెక్యూర్డ్ క్రెడిటర్ వెచ్చించిన ఖర్చులతో పాటు మొత్తం బకాయిలను పైన పేర్కొన్న వేలం తేదీకి చెల్లించినట్లయితే ఆస్తి విక్రయించబడదు మరియు ఎం/ఎస్. ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌పై ఎటువంటి బాధ్యత / దావా లేకుండా ఉద్దేశిత బిడ్డర్ల నుండి స్వీకరించబడిన అన్ని బిడ్‌లు వారికి తిరిగి ఇవ్వబడతాయి.
ఈ నోటీసు తేదీ నుండి పైన పేర్కొన్న రోజుల్లోగా తాజా వర్తించే వడ్డీ మరియు ఖర్చులతో పాటు పైన పేర్కొన్న మొత్తం బకాయిలను పూర్తి చెల్లించవలసిందిగా పిలుపునిస్తూ సర్ఫేసీ చట్టం యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) యొక్క నిబంధన 8(6)&9 కింద రుణగ్రహీత/హామీదారు/తనఖాదారుకి చట్టబద్ధ 30 రోజుల నోటీసు జారీ చేయడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న నిబంధనలు మరియు షరతుల ప్రకారం హామీగా పెట్టిన ఆస్తి విక్రయించబడుతుంది. 30 రోజుల వ్యవధిలో ఆస్తి నుండి దార్తి చేయబడని వారి సామాన్లు/వస్తువులను తొలగించవలసిందిగా రుణగ్రహీతలను అభ్యర్థించడమైనది. లేకుంటే అది పూర్తిగా వారి బాధ్యత మరియు ఖర్చుపై ఆస్తి నుండి తొలగించబడును.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేదీ: 05-జూన్-2023 సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

నాదెండ్లను కలిసిన జనసేన నాయకులు

విశాలాంధ్ర-సత్తెనపల్లి: జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ని సత్తెనపల్లి నియోజకవర్గం జనసేన నాయకులు ఆదివారం మంగళగిరిలోని జనసేనపార్టీ ప్రధాన కార్యాలయానికి వెళ్లి కలిశారు. ఇటీవల సత్తెనపల్లి పట్టణంలో జరిగిన భూ కుంభకోణం గురించిన సమాచారాన్ని వారికందించి, చర్చించార. కుంభకోణాన్ని వెలుగులోకి తీసుకొచ్చిన స్థానిక జనసేన బృందాన్ని వారు అభినందించారు. "ధూళిపాళ్ళ పోలేరమ్మ గుడి నుండి భృగుబండ జగన్నాథస్వామి గుడివరకు పాదయాత్ర" చేయాలన్న పార్టీ నియోజకవర్గ నాయకులు బొర్రా వెంకట అప్పారావు సంకల్పంలో భాగంగా ఈ నెల 7వ తేదీన నిర్వహించ తలపెట్టిన పాదయాత్రకి మనోహర్‌ని ఆహ్వానించారు. కార్యక్రమంలో బొర్రా వెంకట అప్పారావుతో పాటు జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబ శివరావు, జిల్లా సంయుక్త కార్యదర్శి అంపిరాయని కళ్యాణ రాజేశ్వరి, కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్ కుమార్, మండల అధ్యక్షులు తోట నర్సయ్య, శిరిగిరి పవన్ కుమార్, తాడువాయి లక్ష్మి, నాదెండ్ల నాగేశ్వరావు, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు బత్తుల కేశవ పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో ఏరువాక పూర్ణిమ

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: పిడుగురాళ్ల మండల, పట్టణ టీడీపీ ఆధ్వర్యంలో ఆదివారం ఏరువారం ఏరువాక పూర్ణిమ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు రుణమాఫీ, అనేక వ్యవసాయ పరికరాలు, ట్రాక్టర్లు ఉచితంగా పంపిణీ చేసి, రైతులకు ఉచితంగా కరెంటును కూడా ఇచ్చి వారి అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ పాల్పడిందన్నారు. కానీ ఒకే ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన వైసీపీ ప్రభుత్వం రైతులను విస్మరించి వ్యవసాయ పరికరములు, నాణ్యమైన గింజలు, ఎరువులు కూడా ఇవ్వని పరిస్థితిలో రైతులను అధోగతి పాలు చేశారన్నారు. చివరకు రైతుల మోటార్లకు కూడా మీటర్లు బిగించి వారి మెడలకు ఉరితాళ్ళు పడేలాగా చేశారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని మళ్ళీ ముఖ్యమంత్రి చేయడానికి రైతులందరూ సంసిద్ధంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా రైతు సోదర సోదరీమణులకు ఏరువాక పౌర్ణమి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ గండికోట వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు పాండు రంగ శ్రీను, రాష్ట్ర పార్టీ కార్యదర్శి తురక వీర స్వామి, రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు కనిగిరి శ్రీను, రాష్ట్ర వాణిజ్య విభాగ కార్య నిర్వ కార్యదర్శి జొన్నలగడ్డ శ్రీను, మాచవరం మండల పార్టీ కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గిరిజనేతర జాతులను ఎస్టీల్లో చేర్చే ప్రయత్నం మానుకోవాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: గిరిజనేతర జాతులను ఎస్టి జాబితాలో చేర్చే ప్రయత్నాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని గిరిజన రిజర్వేషన్ పరిరక్షణ కమిటీ, ప్రజా సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. నరసరావుపేట పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం గిరిజన రిజర్వేషన్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ నిర్వహించారు. ఈ సమావేశానికి గిరిజన రిజర్వేషన్ పరిరక్షణ కమిటీ కన్వీనర్ వి కోట నాయక్ అధ్యక్షత వహించారు. బోయ, వాల్మీకి, బెంతు, ఒరియా తదితర గిరిజన ఇతర జాతులను ప్రభుత్వాలు ఎస్టీల జాబితాలో చేర్చాలని ప్రయత్నిస్తున్నాయని, ఈ ప్రయత్నాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నామని ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు అన్నారు. సమావేశంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో ప్రభుత్వాలు పెద్ద ఎత్తున గిరిజన రిజర్వేషన్లు రద్దు చేస్తూ గిరిజనులకు తీవ్ర అన్యాయం చేయాలని చూస్తున్నారని అన్నారు. గిరిజనులు పోరాటాలతో సాధించుకున్న హక్కులను కాలరాస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మైదాన ప్రాంతంలో ఉండే గిరిజనేతరులను ఎస్టీ జాబితాలో చేర్చి అంబానీ, అదాని లాంటి వారికి అడవుల్లో ఉన్న కోట్ల విలువైన ఖనిజ సంపదను దోచిపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ఆదివాసీలు, గిరిజనులు ఐక్యంగా పోరాటాలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పిడిఎం రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వరరావు, కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి డి ప్రభాకర్, బి కొండారెడ్డి, ఉన్నం నాగేశ్వరరావు, అంజమ్మ, ధర్మ మోహన్ కుమార్, శీను నాయక్, సిపిఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆర్ ప్రసన్నకుమార్, ఐద్వా నాయకురాలు నాగమ్మ బాయ్, సామ్రాజ్యం, సాంబయ్యలు పాల్గొన్నారు.

రైతు సంక్షేమం టీడీపీతోనే : బ్రహ్మారెడ్డి

విశాలాంధ్ర-విజయపురిసౌత్: రైతు సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్య మని ఆ పార్టీ మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మండలంలోని కొప్పునూరు గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఏరువాక పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న బ్రహ్మారెడ్డి పంచెకట్టు ధరించి నాగలితో పొలం దున్ని రైతులను ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ హయాంలో రైతుల కోసం ప్రత్యేక బడ్జెట్ ను ప్రవేశ పెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచినట్లు పేర్కొన్నారు. రైతు రుణమాఫీ, గిట్టుబాటు ధర, సబ్సిడీపై నాణ్యమైన ఎరువులు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో యుద్ధప్రాతిపదికన పంట నష్ట పరిహారం ఇచ్చిన ఘనత నారా చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. మహానాడులోని చంద్రబాబు నాయడు ప్రకటించిన మ్యానిఫెస్టోలో రైతుకు ప్రతి ఏటా 20 వేల రూపాయల నగదు ఉచితంగా అందిస్తామని హామి ఇచ్చినట్లు తెలిపారు. పాలక ప్రభుత్వం గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని విమర్శించారు. వైసీపి పాలనలో ప్రజలు సుభిక్షంగా లేరన్నారు. 2024 ఎన్నికలలో తెదేపా ప్రభుత్వం ఏర్పడి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు. కార్యక్రమంలో కుర్రి శివారెడ్డి, నేరేటి వీరాస్వామి, గుండాల శ్రీనివాస్, మున్నా రాంబాబు, సాతులూరి కుమార్,బొల్లా వెంకటేశ్వర్లు, గొట్టిముక్కల బాబు, వస్తుపురి శ్రీరామూర్తి, మధు, ఆదెపు కోటయ్య, గుండాల చిన శ్రీను, రమావత్ రాంసింగ్, రామిశెట్టి సైదారావు, గన్నెబొయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పారా వెంకటేశ్వర్లు మృతి



విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ పట్టణంలోని జయంతి హాస్పిటల్‌లో గురపనాయుడుపాలెం సొసైటీ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ నూజండ్ల మండల సీనియర్ నాయకులు పారా వెంకటేశ్వర్లు మృతి చెందారని తెలుసుకున్న అనంతరం హాస్పిటల్‌లోని వారి పార్థీవ దేహాన్ని వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు సందర్శించారు. వారితో పాటు నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ బాలు చిరస్మరణీయులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఎంతో మంది ప్రజల అభిమానం పొందిన గాన గంధర్వుడు దివంగత ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం చిర స్మరణీయులని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు కొనియాడారు. ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం జయంతి సందర్భంగా స్థానిక నాజ్ సెంటర్ సర్కిల్ నందు గల ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహ వద్ద కళాదర్బార్, ది తాగూరు మెమోరియల్ థియేటర్ ట్రస్ట్ వారి ఆధ్వరంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో పాల్గొని ఆయని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మనోహర్ నాయుడు మాట్లాడుతూ బాల సుబ్రహ్మణ్యం తెలుగువాడిగా పుట్టటం మన అదృష్టమన్నారు. వారి గాన మాధుర్యంతో ఎంతో మంది ప్రజల అభిమానాన్ని పొందారని, అటువంటి వారి స్మృతులు ప్రజలు ఎప్పటికి మర్చిపోకూడదన్నారు. బాల సుబ్రమణ్యం భారతదేశంలోని అన్ని భాషలలో పాటలు పాడారని, ఏ భాషలో పాట పాడినా ఆ బాషకు చెందిన వ్యక్తిగా పాడేవారన్నారు. ముఖ్యంగా ఆయన తెలుగువారగుట మనందరం గర్వించదగ్గ విషయమన్నారు. తెలుగు ఖ్యాతిని విశ్వ విఖ్యాతం చేసిన బాల సుబ్రహ్మణ్యం విగ్రహం ఏర్పాటు చేసినందుకు కళాదర్బార్ అధ్యక్షులు పొత్తూరు రంగారావును అభినందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కళా దర్బార్ వ్యవస్థాపక అధ్యక్షుడు పొత్తూరి రంగారావు, ది టాగూరు మెమోరియల్ థియేటర్ ట్రస్ట్ సభ్యులు, గాయనీ, గాయకులూ, అభిమానులు పాల్గొన్నారు.

సీఐకు సన్మానం

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణానికి నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన సాంబశివరావును వినుకొండ నియోజకవర్గం శ్రీ కాళికా మాత వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గుంటి కాళింగ రాజు అధ్యక్షతన, కార్యవర్గ సభ్యులు దుశాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాళింగ రాజు మాట్లాడుతూ పట్టణంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెనువెంటనే ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి సారించి మైనర్లు వాహనాలు నడపడాన్ని అరికట్టే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ పై అవగాహన కల్పించి ప్రమాదాలను నివారించటం వంటి మంచి కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి వల్లపు పున్నయ్య, ట్రెజరర్ బత్తుల వెంకటనారాయణ, ముసలయ్య, వి వెంకటేశ్వర్లు, డి సత్యం, వీ కృష్ణ, టీ. సూర్యనారాయణ, సత్తిరాజు, డి ఏడుకొండలు, బి కొండలు, టి వెంకటేశ్వర్లు, పి బ్రహ్మయ్య, డి రంగారావు, పి అంకమ్మరావు, టి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానంలో ఏరువాక పౌర్ణమి

విశాలాంధ్ర-వినుకొండ: శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా లోక కళ్యాణ నిమిత్తము స్వామివారికి విశేషంగా ఒక వెయ్యి ఎనిమిది మామిడి పండ్లతో సహస్రనామార్చన 108 కలశాలతో జ్యేష్ఠభిషేకం అనంతరం తిరుప్పావడ సేవ జరిగింది. ఈ కార్యక్రమనకు మహిళ, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు రెడ్డి బంగారయ్య మాట్లాడుతూ గత సంవత్సరం లాగానే వర్షాలు బాగా కురిసి ఈ సంవత్సరం కూడా రైతులకు పంటలు బాగా పండాలని స్వామివారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అచ్యుత కృష్ణ సుబ్బారావు, ట్రెజరర్ కాళ్ళ రామకోటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు సూరే వెంకటసుబ్బయ్య, గుడిపాటి కోటేశ్వరరావు, జీ మాధవరావు, కొత్తమాసు పెద్ద రాములు, అన్న వీరబ్రహ్మం, ఆలయ అర్చకులు శ్రీనివాసులు, శ్రావణ్ కుమార్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

విశాలాంధ్ర-వినుకొండ: శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి నూతన విగ్రహ ఆలయ శిఖర జీవధ్వజ ప్రతిష్ఠ మహోత్సవములకు ఈ నెల4వ తేదీ నుండి 8వరకు నిర్వహించే ప్రతిష్ఠా ప్రారంభోత్సవ మహోత్సవానికి రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు కేసన శంకర్రావు, రాష్ట్ర బీసీ సంగం యువత అధ్యక్షులు కుమ్మర కాంతి కుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ఆలయంలో ఏర్పాటు చేసిన ధ్వజస్తంభం అలాగే విగ్రహాలు ఏర్పాటును వీక్షించారు. అనంతరం కేశవ శంకర్రావు మాట్లాడుతూ వైకాన ఆగమ శాస్త్ర విధివిధానాలతో నిర్మించబడ్డ ఈ ఆలయం భావితరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అనంతరం కేశవ శంకర్రావు రాష్ట్ర యువత అధ్యక్షులు కుమ్మర కాంతి కుమార్‌ను ఘనంగా సత్కరించారు. అలానే ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ నాలుగో తారీఖు సాయంత్రం వాస్తు హోమం అంకురార్పణ 5వ తారీఖు సోమవారం హోమములు, ఆరో తారీఖున నూతన విగ్రహాలకు హారతి లగు పూర్ణాహుతి, ఆరో తేదీన మంగళవారం అగ్ని ధ్యానం నవగ్రహ మూల మంత్రం హోమాలు, ఏడో తారీఖు బుధవారం మూర్తి హోమము స్నాపన తిరు తిరుమంజనం ఎనిమిదో తేదీన గురువారం ఉదయం కుంభారాదనము ముక్త హోమములు విగ్రహ ప్రతిష్ఠ మహా పూర్ణాహుతి ఆలయ ప్రదక్షిణం ప్రథమ హారతి మధ్యాహ్నం 12 గంటలకు అన్నసంతర్పణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

'భవిష్యత్తుకి గ్యారంటీ' ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: తెలుగుదేశం పార్టీ చేపట్టే "భవిష్యత్తుకి గ్యారంటీ" పేరుతో చేపట్టే కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే విదంగా కార్యకర్తలను సన్నద్ధం చేయాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) నాయకులకు సూచించారు. ఆదివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి ఆధ్వర్యంలో క్లస్టర్ ఇంచార్జిల సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇదేం ఖర్మ, హౌస్ హోల్డ్ మ్యాపింగ్ కార్యక్రమాన్ని బాగా నిర్వహించినందున నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. అలానే ఏరువాక పౌర్ణమి సందర్భంగా వర్షాలు బాగా పడి పంటలు బాగా పండి, రైతన్న సంతోషంగా ఉండాలని రైతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మోటార్లుకి మీటర్లు పెడుతూ రైతుల మెడకు ఉరి తాడు బిగిస్తున్నారని, 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి, 4 వేల కోట్లతో ప్రకృతి విపత్తుల నిధి ఏర్పాటు చేస్తామంటూ మోసం చేశారని విమర్శించారు. కనకాచారి మాట్లాడుతూ చంద్రన్న పాలనలో వ్యవసాయ రంగంలో సగటున 11 శాతం వృద్ధిరేటు సాధించటం జరిగింది అని, పట్టిసీమ ద్వారా కృష్ణ-గోదావరి నదులను అనుసంధానం చేసి, రైతులకు సకాలంలో నీరు అందించటం జరిగింది అని, నేడు ఆర్బీకేల పేరుతో ఆర్భాటమే తప్ప రైతులకు ఒరిగింది ఏమి లేదని దీంతో వ్యవసాయం గిట్టుబాటు కాక క్రాప్ హాలిడేలు ప్రకటిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని రాజేష్, ఈరంటి వరప్రసాద్, అడక శ్రీను, మానం శ్రీను, పాకలపాటి శ్రీకాంత్, చింతకాయల రామారావు, కన్నసాని బాజీ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

నారా ఛారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: వివిధ సమస్యలతో బాధపడుతున్న 16 మందికి నారా ఛారిటబుల్ ట్రస్ట్ సీఈవో గోనుగుంట్ల శివ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున 16 మందికి సంస్థ కార్యాలయంలో అందించనున్నట్లు ట్రస్ట్ సీఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంజి మోహన్, మాజీ కౌన్సిలర్లు దివ్వెల వెంకట రత్నం, గాలం కోటేశ్వరరావు, నాయకులు కొండ్రగుంట శ్రీనివాసరావు, దగ్గు మల్లి కోటేశ్వరరావు, పుల్లగూర భక్త వత్సలం నాగభైరు శ్రీరామ్మూర్తి, చుండి వెంకటసురేష్ కుమార్, కె.వసంత్, పొన్నం రామాంజనేయులు పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామంలో ఆదివారం శ్రీ కాశి అన్నపూర్ణేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు నుదుంపాటి హనుమంతరావు శర్మ, హరినాథ్ శర్మ పాల్గొని మహిళా భక్తులతో శివలింగానికి పంచామృత అభిషేకాలు రుద్రాభిషేకాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో శివ పారాయణం నిర్వహించారు. ఉదయం తెల్లవారుజామున పుణ్య స్థానాల ఆచరించి గణపతి పూజతో ప్రారంభించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

రామాలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పెదకూరపాడు: ఆధ్యాత్మిక గురువులు శ్రీపతి బాలకృష్ణ చార్యులు, పరుచూరి శ్రీనివాస ఆచా ర్యులు ఏరువాక పౌర్ణమి పురస్కరించుకొని ఆదివారం రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సత్సంగం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జేష్ఠం నక్షత్రం వేళ నాగలి సారించి పనులు మొదలు పెట్టేందుకు మంచి రోజు అని వివరించారు.

సామ్రాజ్యం భౌతికకాయానికి నివాళి

విశాలాంధ్ర-అమరావతి: మండలం లోని ఎనికెపాడు గ్రామ సర్పంచ్ నంబూరు సూర్యనారాయణ మాతృమూర్తి నంబూరు సామ్రాజ్యం మృతి చెందారు. ఆదివారం స్థానిక శాసన సభ్యులు నంబూరు శంకరరావు సతీమణి వసంత కుమారి ఆమె భౌతికకాయా నికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సత్యనారాయణకు పరామర్శ

విశాలాంధ్ర-అమరావతి: కంటి ఆపరేషన్ చేయించుకున్న ఉపాధ్యాయుడు బలుసుపాటి సత్యనారాయణను అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ రాష్ట్ర చైర్మన్, అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు ఆదివారం పరామర్శించారు. ధరణికోటలోని సత్యనారాయణ స్వగృహాన్ని సందర్శించి ఆయన యేగ క్షేమాలు, ఆపరేషన్ అనంతర కంటిచూపు పరిస్థితిని గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

మాల మహానాడు మండల యూత్ అధ్యక్షులుగా ఆశీర్వాదం

విశాలాంధ్ర-నూజెండ్ల: మండలంలోని దాట్లవారి పాలెం గ్రామానికి చెందిన బోయిన ఆశీర్వాదంనీ నూజెం డ్ల మండల మాల మహానాడు యూత్ అధ్యక్షులుగా నియో జకవర్గ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గోదా జాన్ పాల్ ఆదేశాల మేరకు వినుకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కీర్తిపాటి వెంకటేశ్వర్లు వర్కింగ్ అధ్యక్షులు గుడిపూడి ఏసురత్నం చేతుల మీదుగా ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆశీర్వాదం మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి యూత్ అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర కమిటీకి, నియోజకవర్గ కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామాల్లో తిరిగి మాలలను చైతన్యపరిచి వారికి ఉన్న సమస్యలపై పోరాడి న్యాయం చేస్తానని, మండలంలో మాలలకు ఎటువంటి సమస్య వచ్చినా ముందుండి పోరాడుతానని అంబేద్కర్ భావజా లాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కనమల అంకారావు, మండల ఉపాధ్యక్షులు భాగ్యరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-శావల్యాపురం: మండలంలోని కారుమంచి గ్రామంలో వేంచేసియున్న శ్రీలక్ష్మి అలివేలి మంగ సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఆలయ అర్చక స్వాములు కొడవటిగంటి కృష్ణమాచార్యులు, రంగాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మూలవిరాట్ వెంకటేశ్వరస్వామి వారికి వేద పండితులు ప్రత్యేక అలంకరించి ఘనంగా అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు ఓట్ల నాగేశ్వరరావు, బొల్లా పేరయ్య, చుండూరి మల్లికార్జునరావుల నేతృత్వంలోజరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకునని, స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-అమరావతి: మండల కేంద్రమైన అమరావతిలోని శ్రీఅమరలింగేశ్వర స్వామి దేవాలయం ఎదురు కృష్ణా నదిలో సుమారు 55 సంవత్సరాల వయసు గల మగ వ్యక్తి చనిపోయి ఉన్నాడు. మొఖంపై తెల్లని గడ్డం కలదు. మృతుని ఆచూకి కోసం అమరావతి సిఐ ఎ.వి.బ్రహ్మం, ఎస్ఐలను ఫోన నెం. 94407 96217, 94407 96266లలో సంప్రదించాలని తెలియజేశారు.

సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

విశాలాంధ్ర-పెదకూరపాడు: నియోజకవర్గ పరిధిలోని క్రోసూరులో ఈ నెల 12వ తేదీన సీఎం జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా సభ ప్రాంగణం, వేదికలకు సంబం ధించి మండలంలోని క్రోసూరు ఏపీ మోడల్ స్కూల్, జడ్పీ హైస్కూల్, బయ్యవరం గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌ను పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి, కలెక్టర్ శివశంకర్, ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, సత్తెనపల్లి డీఎస్పీ బి.ఆదినారాయణ, పెదకూరపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరాస్వామిలు పరిశీలించారు. ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రైల్వే మంత్రి రాజీనామా చేయాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: బాలాసోర్‌లో జరిగిన రైల్ ప్రమాదంలో వందలాదిమంది ప్రయాణీకులు మరణించడంపట్ల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గద్దం పాల్ విజయ కుమార్ సంతాపం తెలిపారు. రైల్ ప్రమాదం ముమ్మాటికీ మానవ తప్పిదమేనని అక్కడ జరిగిన సంఘటనను బట్టి తెలుస్తుందని అన్నారు. సిగ్నల్ సమస్యతో ఆగి ఉన్న గూడ్స్‌నీ ట్రైన్ ఢీకొనడంతో జరిగిన ప్రమాదంలో వందలాదిమంది ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమైన సంఘటన అని పాల్ అన్నారు. రైల్వే సిబ్బంది తప్పిదం వలన జరిగిన ఈ సంఘటనకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి రైల్వే మంత్రి రాజీనామా చేయాలని పాల్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రైల్వే శాఖ తప్పిదాన్ని వేరేగా చూపి సానుభూతి పొందడానికి ఎట్టిపరిస్థితుల్లో ప్రయత్నం చేయకూడదని పాల్ అన్నారు. ఈ సంఘటనలో అసాంఘిక శక్తుల కుట్ర లేదని ఆగి ఉన్న గూడ్స్‌నీ డీ కొనటం బట్టి, తప్పుడు సిగ్నల్ వలన వేరే లైన్‌కి రైల్ వెళ్ళటం వలన ప్రమాదం జరిగినట్లు తెలుస్తుందని పాల్ అన్నారు. గతంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా అప్పటి రైల్వే మంత్రి జగ్జీవన్ రామ్ రాజీనామ చేసినట్లే ఇప్పుడు రైల్వే మంత్రి కూడా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్రమోడీ తన పాలన కాలంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు, కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తూ నౌకాశ్రయం, రైల్వే శాఖను కూడా నిర్వీర్యం చేస్తూ పాలన సాగిస్తున్న విషయం దేశ ప్రజలు గమనిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం రైల్వే శాఖాలో ఎలాటి దుర్ఘటనలు జరగకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

డ్రంక్ అండ్ డ్రైవ్

విశాలాంధ్ర-వినుకొండ: డ్రంక్ అండ్ డ్రైవ్‌పై శనివారం రాత్రి పట్టణ సీఐ ఎస్. సాంబశివరావు ఆధ్వర్యంలో పోలీసు బృందం స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. అతిగా మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు ఆటోలు, మినీ లారీలు నడిపే వారిపై నిఘా పెట్టారు. ఆర్టీసీ సెంటర్లో వాహనాలను ఆపి బ్రీతింగ్ అనలైజర్‌తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అతిగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ముగ్గురిని. టాటా ఏసీ వాహన డ్రైవర్ను అదుపులోకి తీసుకొని ఆయా వాహనాలను పోలీస్ స్టేషన్కు తరలించారు. వారిని కోర్టులో హాజరు పరుస్తున్నట్లు సీఐ. సాంబశివరావు తెలిపారు.

అవార్డు గ్రహీత సూరిబాబుకు సన్మానం

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక బోసు బొమ్మ సెంటర్‌లో ఉన్న సాయిబాబా కళ్యాణ మండపంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పల్నాడు జిల్లాలోని వ్యాపారస్తులు సమావేశంలో డాక్టరేట్ అవార్డ్ గ్రహీత శ్రీఆంజనేయ విలాస్ నిర్వాహకులు ఇమ్మడి శెట్టి సూరిబాబును బీజేపీ నేతలు శాలువాతో సత్కరించారు. వినుకొండ వాసికి గౌరవ డాక్టరేట్ అవార్డ్ రావటం మన వ్యాపారస్తులకు చాలా గర్వంగా వుందని మేడమ్ రమేష్ అన్నారు. నాణ్యమైన హోటల్ నిర్వహణ, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ చెన్నైలో జరిగిన అవార్డ్ ప్రధానోత్సవాలలో సూరిబాబు ఈ డాక్టరేట్ అవార్డ్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు ఎండ్లూరి వీరయ్య, రాఘవులు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రైలు ప్రమాద మృతులకు సంఘీభావంగా కొవ్వొత్తుల ప్రదర్శన

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్ : పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) ఆధ్వర్యంలో ఒడిశాలో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో మృతి చెందిన వారికి సంఘీభావంగా, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆదివారం స్థానిక లక్ష్మీపురంలోని మదర్ దెరిస్సా విగ్రహం వద్ద కొవ్వుతులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ రైలు ప్రమాదం అత్యంత బాధాకరమని, దేశ చరిత్రలో ఇది ఒక దుర్దినమని, భారత రైల్వేలో విషాదమైన రోజు అని, ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా రైల్వే శాఖ తగు జాగ్రత్తలు తీసుకోని, సిగ్నలింగ్ వ్యవస్థను మెరుగు పరిచి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను కల్పించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని రాజేష్, కార్పొరేటర్లు కొమ్మినేని కోటేశ్వరావు, ఈరంటి వరప్రసాద్, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, కసుకుర్తి హనుమంతరావు, రావిపాటి సాయికృష్ణ, మానం శ్రీను, వడ్లమూడి వెంకటేశ్వరావు, పోపూరి నరేంద్ర, శ్రీ రామ్ రాజీవ్ ఆనంద్, గుడపాటి రమేష్, కన్నసాని బాజీ, వల్లంశెట్టి వీరయ్య, విజయలక్ష్మి, రమాదేవి, ధర్మ తేజ, అమృతరావు, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా ఏరువాక ఉత్సవం

విశాలాంధ్ర-మంగళగిరి: నగర పాలకసంస్థ పరిధిలోని కాజ నడిబొడ్డున గల శ్రీరత్న గర్భ విఘ్నేశ్వర స్వామి ఆలయం వద్ద ఏరువాక పౌర్ణమి పండుగను వైభవంగా నిర్వహించారు. ఏరువాక ఉత్సవ ఆదివారం పెదకాపులు, రైతులందరూ కలసి ఏరువాక పౌర్ణమి నిర్వహించారు. ఈ ఏడాది అంతా పంటలు బాగా పండాలని, రైతులకు శుభం జరగాలని, అకాల పరిస్థితులు ఎదురుకాకుండా పంటలను రక్షించాలని భగవంతుని ప్రార్థించి అలంకరించిన అరకలను, ట్రాక్టర్లను మేళతాళాలతో తీసుకొని వెళ్లి పూజలు చేసుకొని వ్యవసాయ పనులు మొదలుపెట్టారు. విఘ్నేశ్వరస్వామి గుడికి నాలుగు వైపుల వున్న స్థంభాలపై నిలబడి ఉండ్రాళ్ల ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. ఈ ఉత్సవాల్లో ఉత్సవ పెదకాపులు సింహాద్రి వెంకటరామారెడ్డి, కుక్కల కోటేశ్వరరావు, చెన్నం శ్రీనివాసరావు, బొమ్ము పిచ్చిరెడ్డి, జనసేన నాయకులు మారుతి రావు, రైతులు గ్రామ ప్రజలు భక్తులు ఏరువాక ఉత్సవాలలో పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు రూ.20 లక్షలు ఇవ్వాలి

విశాలాంధ్ర- చీరాల : ప్రయణంలోనే ప్రాణాలు వదిలిన రైల్వే బాధితులకు ప్రభుత్వం రూ. 20 లక్షలు ఆర్థిక సహాయం చేయాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని అన్నారు. చీరాల పట్టణంలో ఒరిస్సాలో జరిగిన రైలు ప్రమాదఘటనపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపై నిరసన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మృతుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. క్షతగాత్రులకు ఐదు లక్షలు పరిహారం ఇవ్వాలని, ప్రమాదానికి కారణమైన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని అన్నారు. బేషరతుగా రైల్వే మంత్రి రాజీనామా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన పార్టీ నాయకులు షేక్ రషీద్, సాధిక్, జిలాని, బాషా, మగ్బుల్, కాలేష, అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

కనక నాగవరపమ్మను దర్శించుకున్న ఆర్డీవో

విశాలాంధ్ర- వేటపాలెం : శ్రీశ్రీ కనక నాగవరపమ్మ అమ్మవారిని ఆదివారం చీరాల ఆర్డీవో సరోజినీ దేవి వారి కుటుంబ సభ్యులతో కలసి అమ్మవారిని దర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల కొంగుబంగారం, కోరికలు తీర్చే ఆ మహాతల్లిని దర్శించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఆమె ఈ సందర్భంగా అన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ జి.వి.ఎల్. కుమార్ సాంప్రదాయాల ప్రకారం వారి కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించి పట్టుచీర పసుపు కుంకుమలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బండ్ల బాబు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర- రేపల్లె : ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రితిక్ సాయి అన్నారు. పట్టణంలోని వీరవల్లి కోటయ్య ఫంక్షన్ హాల్‌లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా డీఎస్పీ మురళి కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రితిక్ సాయి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే ఆశయంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ రేపల్లె రూరల్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి వైద్యులతో శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కళ్ళద్దాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆపరేషన్ అవసరం అయిన వారికి ఉచితంగా చేసి పంపించనునట్లు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ సభ్యులు ఎమ్ ఎమ్ సక్సేనా, డాక్టర్ వసంతం వీరారాఘవయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సత్యదేవ వ్రతం

విశాలాంధ్ర- యద్దనపూడి : మండలంలోని యనమదల గ్రామంలో శ్రీ సీతారామ స్వామి ఆలయంలో జ్యేష్ఠ పౌర్ణమి సందర్భంగా 43 మంది దంపతులతో ఉచిత సామూహిక సత్యదేవ వ్రతం ఘనంగా నిర్వహించారు. ఆలయప్రధాన అర్చకులు శ్రీ దీవి మురళీ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో వంశపారాంపర్య ధర్మకర్త శ్రీ నిమ్మరాజు శేషకుమార్ నిర్వహించారు. దంపతులకు ధర్మకర్త నూతన వస్త్రాతులతో సత్కరించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో యణమదల యద్దనపూడి, చింతపల్లిపాడు, దేగరాముడి, మార్టూరు, అనంతవరం తదితర గ్రామాల నుండి భక్తులు పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర- యద్దనపూడి : గ్రామాల్లో సామరస్య వాతావరణం కలిగి ఉండాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మార్టూరు సీఐ షేక్ టి.ఫిరోజ్ అన్నారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలకు మేరకు యద్దనపూడి మండలంలోని యద్దనపూడి, చింతపల్లిపాడు,పోలూరు గ్రామా లలో గ్రామస్తులతో శాంతి సమావేశాలు ఏర్పాటు చేశారు. పోలూరు, చింతపల్లిపాడు గ్రామాల్లో ఇటీవల కొన్ని వివాదాలు జరిగి కేసులు నమోదు చేశామన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో అందరూ కలిసిమెలిసి జీవించాలని చిన్న చిన్న సంఘటనలు గొడవలు పడి కేసులు నమోదైన వారికి భవిష్యత్తులో చాలా సమస్యలు వస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ, పర్చూరు ఎస్సై చెంచు ప్రసాద్, మార్టూరు ఏఎస్ఐ షేక్ సైదా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దేవల మనుబ్రహ్మ జయంతి

విశాలాంధ్ర- వేటపాలెం : దేవబ్రాహ్మణ (దేవాంగ) సామాజిక వర్గ వంశ మూల పురుషుడు దేవల మనుబ్రహ్మ జయంతి కార్యక్రమాలను ఆదివారం జ్యోతిర్మయి దేవాంగ సమితి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వేటపాలెం మండలంలోని దేశాయిపేట పంచాయతీ పరిధిలోని ఆణుమల్లిపేటలో ఉన్న శ్రీ రామలింగ చౌడేశ్వరీ దేవస్థానంలో ఉన్న దేవల మనుబ్రహ్మ స్వామివారికి సమితి ప్రతినిధులు ఆదివారం పూజలు నిర్వహించి ప్రసాదం వితరణ చేశారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షులు డాక్టర్ గౌరాబత్తుని రవిబాబు, ఉపాధ్యక్షులు బీరక పరమేష్, గౌరవాధ్యక్షురాలు కొసనం నాగమాంబ, సలహాదారులు గుళ్ళాపల్లి షణ్ముఖరావు, కోశాధికారి బుద్ధి మోహనరావు, సహాయ కోశాధికారి నాసిక కోటినాగేశ్వరరావు, బొడ్డు వెంకట సుబ్బారావు, బొగ్గుల పార్థసారధి, దంతం మంతు, బొడ్డు సుబ్రహ్మణ్యం, గౌరాబత్తుని రాజశేఖర్, పెద్దశెట్లు రుద్రకుమార్,ప్రసాదరావు, బొడ్డు సేనాని, సమితి ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకం పై అవగాహన

విశాలాంధ్ర-వేటపాలెం: ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారి ఆధ్వర్యంలో కాలుష్య నియంత్రణ మండలి రీజనల్ ఆఫీస్ వారి పర్యవేక్షణలో పర్యావరణ దినోత్సవం వేటపాలెం సెంటర్లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా జరుగుతున్న ప్రచార కార్యక్రమాలలో భాగంగా ప్రజలకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్, ప్లాస్టిక్ కవర్ల వాడకం వలన కలిగే అనర్థాలు, మిషన్ లైఫ్‌లో మన జీవన విధానాన్ని మెరుగుపరుచుకునే విధంగా అవలంబించవలసిన పర్యావరణ పరిరక్షణకు తీసుకోవలసిన అనేక జాగ్రత్తలపై గ్లోబల్ ఎన్విరాన్మెంటల్ స్టూడెంట్ ఎవర్నెస్ ఆర్గనైజేషన్ వారి కళాకారుల బృందం చేత కళాజాతా ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఉత్తమ రైతులకు సన్మానం

విశాలాంధ్ర-అద్దంకి : ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఆదివారం అద్దంకిలో ఎన్నో ఏళ్ళుగా ఎడ్లతో వ్యవసాయం చేస్తున్న ఉత్తమ రైతులు అద్దంకికి చెందిన నరిశెట్టి కోటేశ్వరరావు,నర్రా సతీష్,దామా అంజనేయులు,మల్లవరపు అంజయ్య,పోలిశెల్లి లక్ష్మీనారాయణ,ఏల్చూరి ఖాశింలను రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ తరపున అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

ప్రజాశాంతికి భంగం కల్గిస్తే ఊచలు లెక్కిస్తాం

రౌడీషీటర్లకు ఎస్పీ వార్నింగ్

విశాలాంధ్ర- బాపట్ల : ప్రజాశాంతికి భంగం కలిగిస్తే ఉపేక్షించబోమని ఊచలు లెక్కిస్తామని ఎస్పీ వకుల్ జిందాల్ రౌడీ షీటర్లను హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఎస్పీ ఆదేశాల మేరకు అన్నీ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లు, పాతనేరస్తులు స్పెషల్ కౌన్సిలింగ్ నిర్వహించి గట్టి వార్నింగ్ ఇచ్చారు. రౌడీషీటర్ల ప్రస్తుత జీవన విధానం వృత్తి నమోదు చేసుకుని సమాజంలో మంచిగా జీవించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్‌జిందాల్ పోలీసు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలోని వివిధ స్టేషన్లో పరిధిలో నివసిస్తున్న రౌడీలు, పాత నేరస్తుల కదలికలపై పోలీసు అధికారులు దృష్టి సారించాలన్నారు. వారితో సన్నిహితంగా వుండే వ్యక్తుల వివరాలు, జీవనోపాధి ఇతర సమాచారాన్ని తెలుసుకోవాలన్నారు. వారు కలుస్తున్న వ్యక్తులపై నిఘా వుంచి, మరల ఏదైనా నేరం చేసే అవకాశం ఉన్నదా అను సమాచారాన్ని తెలుసుకోవాలన్నారు. ఒక స్టేషన్ పరిధిలో నివాసం వున్న నేరస్తులు ప్రస్తుతం వేరొక పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్నట్లయితే వారికి సంబంధించిన సమాచారాన్ని సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓకు తెలియపరచాలన్నారు. ఇలా నేరస్తులకు సంబంధించిన సమాచారాన్ని పోలీస్ అధికారులు పంచుకున్నప్పుడే నేరస్తులు చేయబోయే నేరాలను ముందుగానే గుర్తించి నియంత్రించడానికి అవకాశం ఉంటుందన్నారు. చెడు అలవాట్లకు స్వస్తి చెప్పి సత్ప్రవర్తనతో ఉండాలని ఎవరైనా దానికి భిన్నంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమన్నారు. ఎక్కడ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డా చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. పోలీస్ శాఖ ఆదేశాలను, సూచనలను పెడచెవిన పెట్టి ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై పీడీ యాక్ట్ అమలుపరిచి జిల్లా బహిష్కరణ విధించడానికి కూడా వెనుకాడబోమని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

విద్యార్థినికి అభినందన

విశాలాంధ్ర- చీరాల : ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ కార్పొరేట్ ధీటుగా మార్కులు సాధించడం హర్షణీయమని చీరాల కస్తూరిబా మునిసిపల్ పాఠశాలలో చదువుతూ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీని ప్రోత్సహించడం మా బాధ్యతని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. ఎన్ఆర్ పిఎం హైస్కూల్లో చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చీరాల కస్తూర్బా గాంధీ మునిసిపల్ బాలికల పాఠశాలలో పదవ తరగతిలో 584 సాధించిన బసవ భావన అనే విద్యార్థిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ బసవ భావనని సత్కరించి రూ.10,516 నగదుతో పాటు, రెండు జతలు బట్టలు, పండ్లు, గిఫ్ట్ ఇచ్చామని, భవిష్యత్తులో తన చదువు కోసం ఏదైనా సహాయం చేయుటకు కూడా సిద్ధంగా వున్నామని పేర్కొన్నారు. బాలికలను ఉన్నతంగా తీర్చి దిద్దినందుకు, హైస్కూల్ హెడ్ మాస్టర్ తవ్వా కృష్ణమోహనరావుని కూడా శాలువాతో సత్కరించి ఒక జత బట్టలతో బాటు పండ్లు, గిఫ్ట్ కూడా అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో అమరా వీరాంజనేయులు, పోలుదాసు రామకృష్ణ, డివి సురేష్, శ్రీనివాస్, గుర్రం బధిరి, పలివేటి మురళీకృష్ణ, చీమకుర్తి బాలకృష్ణ, యంయస్ దేగల తిరుపతిరావు, నాగేశ్వరరావు, చారుగుళ్ళ ప్రసాద్, ధరియా సాహెబ్, దండానారాయణరావు, వెంకటస్వామి, సుధాకరరావు, బసవ భావన బంధువులు తదితరులు పాల్గొన్నారు.

అఖండ పౌండేషన్ మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర- బాపట్ల రూరల్ : మండుటెండలో ప్రజా శ్రేయస్సు కొరకు అనునిత్యం శ్రమిస్తూ ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు పెరుగన్నం మజ్జిగ బాటిల్‌ను పౌండేషన్ సెటిలర్ కళ్ళం హరినాథ్ రెడ్డి ఆదివారం అందజేశారు. పట్టణంలో పాత బస్టాండ్ వద్ద అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 12వ రోజు ఆదివారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్ళం హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ నడి నెత్తిన సూర్యుడు మండిపోయే ఎండ బాటసారులు ప్రయాణికులు ఎందరో విలవిలలాడుతు తాగడానికి గుక్కెడు నీరు ఉంటే చాలు దేవుడా అన్నవారికి నేనున్నానంటూ అఖండ ఫౌండేషన్ బాటసారులకు కొన్ని వేల మందికి దాహాన్ని తీరుస్తూ చల్లని మజ్జిగ పంపిణీ చేస్తూ ప్రజల మన్ననలను పొందుతూ రోజుకు కొన్ని వేల గొంతులను తడుపుతూ వారికి కొంత ఉపశమనం కలిగించటం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ప్రజలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయాలని సంకల్పించిన అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్‌కు సభ్యులకు, సహకరిస్తున్న దాతలకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగపాటి శివ, లాయర్ రాజు, సాయి, మొకా శ్రీనివాస్, నరాల శెట్టి శ్రీనివాసరావు, లైన్స్ క్లబ్ అధ్యక్షులు అలపర్తి శ్రీనివాసరావు, కురువ వీరేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రముఖ లాయర్ బీమా లీలా కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో బాలాజీ నగర్

విశాలాంధ్ర- వేటపాలెం : బాలాజీ నగర్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. ఇక్కడ వర్షం పడకపోయినా రోడ్లు చిత్తడి చిత్తడిగా ఉంటాయి. డ్రైనేజీ లేకపోవడంతో అన్ని గృహాలలోని మురుగునీరు రోడ్లపైకి వస్తాయి. మంచి ఎండాకాలం అయిన కానీ రోడ్లమీద మురుగునీరు నిత్యం దర్శనమివ్వడం ప్రత్యేకత. గత ఐదు సంవత్సరాల నుండి ఈ ప్రాంతంలో పంచాయతీ వారి మంచినీటి సౌకర్యం కూడా లేదు. డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి అని ఉన్న పైపులైన్లు పగలగొట్టి మంచినీటి సౌకర్యాన్ని దూరం చేశారు. అప్పటినుండి డ్రైనేజీ వ్యవస్థ లేదు, మంచినీటి సౌకర్యం లేదు. దాదాపు 35 సంవత్సరాల క్రితం ఇక్కడ సిమెంటు రోడ్డు వేశారు. కాలానుగుణంగా ఇది పల్లు ప్రాంతంగా తయారయ్యి వర్షం ఎక్కడ కురిసిన నీరు ఇక్కడకు వచ్చి నిల్వ ఉంటుంది. ఇదే ఏరియా పక్క ప్రాంతంలో దాదాపు నాలుగు అడుగుల ఎత్తులో సీసీ రోడ్లు వేసిన ఇంజనీరింగ్ వ్యవస్థకు ఇక్కడ పల్లు ప్రాంతంలో ఉన్న రోడ్లు వారికి కనపడకపోవడం విడ్డూరం. రోడ్లుబాలాజీ నగర్ ప్రజలందరూ తాగు నీటిని దూర ప్రాంతాల నుంచి నగదు చెల్లించి తెచ్చుకోవటం తప్పడం లేదు. మురుగు వీటితో పాటు ఎక్కువ పిచ్చి చెట్లు పెరగడం వలన దోమలు విపరీతంగా ప్రబలడంతో ఈ ప్రాంత ప్రజలు అనారోగ్యాల పాలు అవుతున్నారు. ఎంత మంది అధికారులు వచ్చిన ఈ రోడ్డు తీరు మారడం లేదని స్థానిక ప్రజలు వాపోతు న్నారు. గ్రామ పంచాయితీ అధికారుల తీరు వలన బాలాజీ నగర్ ఎలాంటి అభివృద్ధి చెందలేదని, పంచాయతీ ఆదరణ కరువైందని ఇకనైనా అధికారులు నిద్రలేచి శాశ్వత పరిష్కారం చూపించాలని బాలాజీ నగర్ వాసులు కోరుతున్నారు.

మొగదారమ్మ తల్లి అన్నసంతర్పణ

విశాలాంధ్ర- నిజాంపట్నం : గ్రామ దేవత, మత్స్యకారుల ఇలవేల్పు శ్రీ మొగదారమ్మ తల్లి సిడిమాను మహోత్సవాలు ఇటీవల ముగిశాయి. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, వైసీపీ నాయకులు మోపిదేవి హరినాథ్ బాబు సహాయ, సహకారాలతో ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఆదివారం ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు ప్రారంభించారు. ఈ అన్నసంతర్పణ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు. ముందుగా ఆలయంలో శ్రీ మొగదారమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదన్నారు. నిజాంపట్నం గ్రామ దేవత శ్రీ మొగదారమ్మ తల్లి ఎంతో మహిమగల తల్లి అని, తల్లి ఆశీస్సులు ఈ తీర ప్రాంత ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నట్లు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బోటు యూనియన్ ప్రెసిడెంట్ కన్నా శీను, మాజీ బోటు యూనియన్ ప్రెసిడెంట్ మోపిదేవి శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జనతా హోటల్ ప్రారంభం

విశాలాంధ్ర- బాపట్ల రూరల్ : బాపట్ల సూర్యలంక రోడ్‌లోని వివేకానంద కాలనీ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన జనతా హోటల్‌ను మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ఆదివారం ప్రారంభించారు. హోటల్ నిర్మాహకులు కరిముల్లాకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. మైనారిటీ నాయకులు షేక్ జిలాని, నరాల శెట్టి ప్రకాష్ రావు, ప్యార్లీ సునీల్, గొల్లపల్లి శ్రీనివాసరావు, గుమ్మడి, షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన 'కరణం'

విశాలాంధ్ర- చీరాల రూరల్ : చీరాల నియోజక వర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత ఉన్నవారందరికీ నిధులు మంజూరు అవుతున్నాయి. చీరాల నియోజక వర్గంలో బొట్లగుంట వీరారాణికి మంజూరైన రూ. 4 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును స్థానిక శాసన సభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి కుటుంబ సభ్యులకు అందించారు. మాట్లాడుతూ ముఖ్యమంత్రి నిధి నుండి ఏ అవసరం కోసం అయితే నిధులు మంజూరు అయ్యాయో ఆ అవసరం పూర్తి చేసుకోవాలని కోరారు. లబ్ధిదారులు మాట్లాడుతూ ఆర్థిక సాయం అందించిన ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు. చీరాల నియోజక వర్గంలో నూతనంగా నియమితులైన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీదేవి, మునిసిపల్ టీపీఓ లక్ష్మీ శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వారిని అభినందించారు.

నేలతల్లి ఆశీస్సులు ఉంటే పసిడి పంటలు పండుతాయి

విశాంధ్ర-అద్దంకి : నేలతల్లి ఆశీస్సులు ఉంటే పసిడి పంటలు పండుతాయని రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు అన్నారు. ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం అద్దంకిలో బసవన్నలను అలంకరించి, అరకను పూజచేసి కాకానిపాలెం,దామావారిపాలెంకు చెందిన రైతులు ఆరుజతల ఎడ్లతో ఏరువాక సాగారు.దేశానికి వెన్నుముక వ్యవసాయం.మన దేశంలో ఎక్కువగా వ్యవసాయం పశుజాతి మీదనే ఆధారపడి ఉంది.ఏరువాక రోజున గోవులను పూజించుకోవడం,వ్యవసాయ పరికరాలను పూజించి దుక్కి సాగును పౌర్ణమి రోజున మొదలెడతారని గోసంరక్షణ కన్వీనర్ పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి తెలిపారు.

ప్రసన్నాంజనేయునికి లక్ష తమలపాకుల పూజ

విశాలాంధ్ర-అద్దంకి : పౌర్ణమి సందర్భముగా ఆదివారం సింగరకొండ శ్రీప్రసన్నాంజనేయస్వామిని లక్ష తమలపాకులతో అలంకరించి ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమానికి ఉభయదాతలుగా గుంటూరు వాస్తవ్యులు బట్టిప్రోలు ఫణికృష్ణ దంపతులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రైతన్న సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర- చీరాల రూరల్ : రైతన్నల సంక్షేమం తెలుగు దేశం పార్టీ తోనే సాధ్యం అని చీరాల నియోజక వర్గ తెదేపా ఇంఛార్జి ఎంఎం కొండయ్య అన్నారు. మండలంలోని కావూరివారి పాలెం పంచాయితీ బొగ్గులవారి పాలెం గ్రామంలో, బోయినవారి పాలెం లలో రైతులతో కలిసి ఏరువాక పౌర్ణమి వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పశువులకు పూజలు చేశారు. అనంతరం అరకు దున్ని పొలం పనులు ప్రారంభించారు. ట్రాక్టరు ఎక్కి పొలం దున్నే పనులలో పాలు పంచుకున్నారు. మాట్లాడుతూ తమ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఏరువాక పౌర్ణమి రోజున రైతులు ఆనందోత్సాహాలతో పొలం పనులు ప్రారంభించే వేడుకలలో పాల్గొన్నట్లు తెలిపారు. మినీ మహానాడు లో విడుదల చేసిన తెదేపా మ్యానిఫెస్టోలో రైతుల కోసం ప్రత్యేక పథకాలు రూపొందించి వారి అభ్యున్నతి కోసం కట్టుబడిన పార్టీ తెదేపా అని అన్నారు. వర్షాలు సక్రమంగా పడి రైతులు మంచి దిగుబడి సాధించాలని ఆకాంక్షించారు. వైకాపా ప్రభుత్వంలో అన్ని ధరలు పెరిగి రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. వ్యవసాయ దారుల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేపట్టి రైతుల సంక్షేమం కోసం తెదేపా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు నాతాని ఉమామహేశ్వర రావు, గంజి పురుషోత్తం, కౌతరపు జనార్ధన్ రావు, గజవల్లి శ్రీనివాసరావు, రైతులు, అధికసంఖ్యలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు హాజరవడం తో పండుగ వాతావరణం నెలకొన్నది.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర - బాపట్ల : విలియంబూత్ కళాశాల నందు 2003-05 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ సైన్సు గ్రూపులో చదివిన పూర్వ విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ తమ మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఎంతో ఆప్యాయంగా పలకరించుకున్నారు. విద్యార్థులు కళాశాలలో వారి వారి అనుభవాలను, తీపిజ్ఞాపకాలను, తమకు మార్గాన్ని నిర్దేశించి తమ అభివృద్ధికి పునాది వేసిన కళాశాలలోని గురువుల యొక్క గొప్పతనాన్ని వివరించారు. తరువాత ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ రీతిగా పూర్వ విద్యార్థిని విద్యార్థులను కలుసుకోవడం ఎంతో సంతోషకరం అని, వారి ప్రేమాభిమానాలకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు సాధించిన ఉన్నతికి తాము ఎంతో గర్వపడుతున్నామని, విద్యార్థులు తాము ఎంచుకున్న రంగాల్లో నీతి, నిజాయితీగా పని చేస్తూ ఇంకా ఉన్నత శిఖరాలకు చేరాలని, జీవితంలో ఎదురయ్యే అన్నిటినీ సమర్థంగా ఎదుర్కోవాలని తెలిపారు. అనంతరం గురువులందరికీ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ మేజర్ రత్న భూషణం, గోపాల కృష్ణమూర్తి, అప్పటి అధ్యాపకులు జయకర్, శ్యామ్ లివింగ్‌స్టన్, పౌలస్, విజ్ఞాన కుమార్, హెబేలు, ఆచార్య, నవీన్, జర్మియా పాల్గొన్నారు.

రమాబాయి విగ్రహాన్ని పగలగొట్టిన దుండగులు

- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న దళిత నేతలు

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల పట్టణంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సతీమణి రామాబాయి విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని దళిత నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాలమహానాడు రాష్ట్ర నాయకుడు శీలం రోజన్‌బాబు మాట్లాడుతూ దైవంగా బావించే అంబేద్కర్ ఆయన సతీమణి విగ్రహం ముక్కు చెవులు ధ్వంసం చేయటం జరిగిదన్నారు. రమాబాయి వర్ధంతి జరిగిన కొన్ని రోజులు కూడా గడవక ముందే దుండగులు దుశ్చర్యకు పాల్పడటం బాధాకరమన్నారు.

ఎన్టీఆర్ ఫుడ్ సైన్స్ కళాశాలలో వేడుకలు

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : బాపట్లలోని డాక్టర్ ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో కాలేజ్, హాస్టల్ డే వేడుకల ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యాక్రమాలు అతిధులను ఆకట్టుకున్నాయి. వేడుకకు ముఖ్య అతథులుగా సీడ్స్ డైరీ ప్రొడక్ట్స్ సీఈఓ డాక్టర్ కిషోర్ ఇందుకూరి విద్యార్థులకు భవిష్యత్తు లక్ష్యాలు, ఉత్తమ జీవిత విధానాలపై సందేశం ఇచ్చారు.

రైతులంతా సుభిక్షంగా చిరునవ్వుతో ఉండాలి

- టీడీపీ ఇన్‌చార్జి వేగేశన నరేంద్రవర్మ

విశాలాంధ్ర - కర్లపాలెం : రైతులంతా సుభిక్షంగా ఉండి ధాన్యపు రాసులతో చిరునవ్వుతో కళకళలాడాలని టీడీపీ ఇంచార్జ్ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. మండలంలోని పెదగొల్లపాలెం గ్రామంలో ఆదివారం ఏరువాక పౌర్ణమి కార్యక్రమాన్ని నిర్వహించారు. వేగేశన కర్లపాలెంలోని పార్టీ కార్యాలయం నుంచి పెదగొల్లపాలెం వరకు రైతులతో కలిసి ట్రాక్టర్ నడుపుతూ ర్యాలీగా పొలంలోకి వెళ్లి దుక్కి దున్ని ఏరువాక కార్యక్రమం నిర్వహించారు. వేగేశన మాట్లాడుతూ ఏరువాక పౌర్ణమి రైతులకు అతి పెద్ద పండుగని భూమిని, పశువులను, వ్యవసాయ పనిముట్లను పూజించే పండుగగా అభివర్ణించారు. నాడు చంద్రన్న పాలనలో వ్యవసాయాన్ని పండుగ చేసి లాభసాటి చేయగా, ఈ నాలుగేళ్ల జగన్ రెడ్డి పాలనలో అన్నదాతలు అప్పుల పాలయ్యారన్నారు. అన్నదాత చేపట్టే ప్రతి కష్టం విజయవంతం కావాలని,ఏ ఆటంకాలు లేకుండా పంట చేతికి అందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నాయకులు సలగల రాజశేఖర్ బాబు, నక్కల వెంకటస్వామి ఉన్నారు.

నన్ను పెళ్లాడే వారు రావాలంటూ కరపత్రాలు

విశాలాంధ్ర- వేటపాలెం : మేనక అందం, ఊర్వశి నాట్యం లేకపోయినా ఫర్వాలేదు.. నన్ను నన్నుగా ఇష్టపడితే చాలు.. అలాంటి వారు ఎవరైనా ఉంటే ధైర్యంగా మా ఇంటికి రండంటూ ఓ కుర్రాడు ఊరంతా పోస్టర్లు అతికించాడు. తెల్లవారుజామున 3 గంటల నుంచి ఉదయం 6 గంటలవరకే అంటూ సమయం కూడా సూచించాడు. ఈ విచిత్రం బాపట్ల జిల్లా వేటపాలెంలోని రామన్నపేటకు చెందిన 28 ఏళ్ళ అయ్యప్పకుమార్ వింత చేష్టలు స్థానికంగా కలకలం రేపాయి. దీంతో పోలీసులు రంగంలోకి దిగి అయ్యప్పకుమార్ కోసం గాలిస్తున్నారు. అయితే ప్రస్తుతం అయ్యప్ప పరారీలో ఉన్నాడు. కరపత్రంలో ఏముందంటే నేనంటే ఇష్టం ఉన్న అమ్మాయిలు, ఎటువంటి ఫోన్లు, ఎస్.ఎం.ఎస్‌లు చేయాల్సిన అవసరం లేకుండా రామన్నపేటలోని నా ఇంటి అడ్రస్‌కు నేరుగా వచ్చి నన్ను ధైర్యంగా కలవగలరని నా అడ్రస్‌కు వచ్చే సమయంలో మీ ఫోటోలు తీసుకొని మీకు వీలు ఉన్న రోజుల్లోనే రాగలరన్నారు. అయ్యప్ప కుమార్ పేరిట ముద్రించిన పాంప్లెట్లు వేటపాలెంలోని అన్ని ప్రధాన సెంటర్లలో దర్శనమిచ్చాయి. నిలకడ లేని మనస్సును కల్గిన మనుషులు తమ గమ్యాన్ని చేరుకోలేరు ఆశపడండి, దురాశ పడవద్దు సూక్తులు కూడా రాసుకున్నాడు. ఇతని చేష్టలు చూసిన జనం ఇదెక్కడి చోద్యమంటూ వ్యాఖ్యానిస్తున్నారు. అయ్యప్ప కుమార్‌కు చిన్నతనంలోనే తల్లి చనిపోతే అమ్మమ్మ దగ్గర ఉంటున్నాడని కరోనా ముందు హైదరాబాద్‌లో ప్రయివేటు ఉద్యోగం చేసుకుంటున్న అయ్యప్ప తిరిగి తన ఇంటికి వచ్చాడు. అప్పటి నుంచి ఖాళీగా ఉంటూ తనకు పెళ్ళి చేయాలని నాయనమ్మ నాగరాజకుమారిని వేధించేవాడు. పనీపాట లేనివాడికి పిల్లను ఎవరిస్తారని నాయనమ్మ మందలించడంతో తనకు తానే పెళ్ళి చేసుకునేందుకు ఈ వింత పద్ధతిని ఎంచుకున్నట్లు కనిపిస్తోందని అయ్యప్ప వ్యవహారం వేటపాలెంలో చర్చనీయాంశంగా మారడంతో పోలీసులు విచారణ చేపట్టారు. గతంలో ఇంకొల్లులో మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో కేసు నమోదు చేసి రిమాండ్‌కు కూడా తరలించినట్లు స్థానికులు తెలిపారు.

ప్లాస్టిక్ వ్యర్థాలు

- సీల్టు తీత పనులపై పాలకుల నిర్లక్ష్యం
- కౌన్సిల్ ఆమోదమున్నా ప్రారంభించని పనులు

విశాలాంధ్ర-రేపల్లె : కొద్ది పాటి వర్షాలకు పట్టణాలు జలమయం అవుతున్న సంఘటనలు ఇటీవల కాలంలో జరుగుతున్నాయి. ప్రజల అలవాట్లు, బాధ్యతారాహిత్యం, అధికారుల అసమర్థత, నాయకుల నిర్లక్ష్యం వెరసి వర్షాకాలం ప్రజారోగ్యానికి ప్రమాదం కలుగుతుంది. పారుదల లేని డ్రైనేజీలతో తాగునీరు కలుషితం కావటం దోమకాటు ద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, మెదడు వాపు వంటి ప్రాణాంతక వ్యాధులు వ్యాప్తి చెందుతాయి. పురపాలకసంఘంలోని ప్రధాన డ్రైనేజీలు అన్ని వ్యర్థలతో పూడుకుపోయాయి. డ్రైనేజీలు క్యారీ బ్యాగులు, డిస్పోజబుల్ గ్లాసుసులు, వాటర్ బాటిల్స్ తో నిండిపోయి. నెహ్రూ విగ్రహం సెంటర్ నుండి మున్సిపల్ ఆఫీసు మీదుగా బస్టాండ్ వరకు ఉన్న డ్రైన్ పూర్తిగా వ్యర్థాలతో నిండిపోయింది. బస్టాండ్ నుండి మసీదు వరకు, అక్కడ నుండి జె ఎల్ బి కళాశాల మీదుగా బేతపూడి రోడ్డు వరకు వెళ్లే డ్రైన్ లో పారుదల లేకుండా క్యారీ బ్యాగులు, ప్లాస్టిక్ వ్యర్థాలు అడ్డుపడ్డాయి. ప్లాస్టిక్ క్యారీ బాగులను నిషేధించాలని ప్రభుత్వం నిషేధ ఆజ్ఞాలు జారీ చేసినా మున్సిపల్ అధికారులు క్యారీ బ్యాగులను నిషేదించటంలో విఫలమయ్యారనే విమర్శలు ఉన్నాయి. ఆదివారం వస్తే చేపలు, రొయ్యలు, పీతలు, చికెన్, మటన్ షాపులలో విచ్చలవిడిగా క్యారీ బ్యాగులు వినియోగిస్తున్నారు. ఇవి కాకుండా కూరగాయలు పండ్ల వ్యాపారులు, జ్యూసు షాపులలోని ప్లాస్టిక్ గ్లాసులు విరివిగా వాడుతున్నారు. ప్రజలు వీటిని రోడ్ల పై ఎక్కడ పడితే అక్కడ పడవేస్తుండటంతో అవి డ్రైనేజీ లోనికి చేరి నీటి ప్రవాహానికి అడ్డు పడుతున్నాయి. డ్రైనేజీలను రోజువారీ తీయక పోవటంతో పెద్ద ఎత్తున వ్యర్థాలు చేరుతున్నాయి. పురపాలక సంఘం అధికారులు ప్రతి సంవత్సరం కొన్ని నిధులు కేటాయించి, డ్రైన్లలో పేరుకుపోయిన సీల్టు తీత పనులు చేయిస్తారు. అయితే ప్రస్తుత పాలకులు ప్రజారోగ్యాన్ని మరిచారు. ప్రతిపక్ష పార్టీల సభ్యులు కౌన్సిల్లో లేకపోవటం పురప్రజలకు శాపంగా మారింది. మార్చి నెలలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో సిల్టు తొలగించేందుకు కౌన్సిల్ ఆమోదం పొందింది. ఇప్పటికి రెండు నెలలు గడుస్తున్నా సీల్టు తీత పనులపై ఏ ఒక్కరు దృష్టి పెట్టలేదు. వేసవిలో చెయ్యాలసిన పనులు వర్ష కాలంలో చేస్తారా అని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా పురపాలక సంఘ అధికారులు, నాయకులు స్పందించి డ్రైలలో పూడికలు తీయాలని ప్రజలు కోరుతున్నారు.